

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్

12 పేజీలు, శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



వివరాలు 7లో

మంత్రి మల్లారెడ్డిని ఘోరంగా ఓడించాలి



వివరాలు 7లో

వ్యూహాలు.. ప్రతి వ్యూహాలు

- విజయమే లక్ష్యంగా అభ్యర్థుల ప్రణాళికలు
- ప్రజాబలం కలిగిన నేతలతో నిరంతరం మంతనాలు
- స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం ఆరా



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రచారానికి మిగిలిన సమయాన్ని వథా చేయకుండా ప్రజల్లోకి వెళు
తున్నారు. గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల బలాబలాలపై ఆరా తీస్తూ పోల్ మేనేజ్‌మెంట్‌పై జోరుగా మంతనాలు సాగిస్తున్నారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నారు. అగ్రనేతలతో ఆకట్టుకునేలా... పోటీలో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఓవైపు అభ్యర్థులు.. మరో పక్క పార్టీ శ్రేణులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. బీఆర్‌ఎస్ నుంచి సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొనగా.. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే మేడ్చల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొనగా.. ఇటీవల మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇక ఏఐసీసీ నేతలతో జిల్లాలో మీటింగ్ లేదా ర్యాలీ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. ఇక శుక్రవారం బీజేపీ మిగతాది 2లో



ముంపు ప్రాంతాల సమస్య పరిష్కరించడంలో పార్టీలు విఫలం

- వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

వివరాలు 2లో

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళి పరిశీలన

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎన్నికల సాధారణ అబ్జర్వర్ ఎస్.కె.జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిలో భాగంగా ఎలాంటి పొరపాట్లు చేయొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్‌కీ గుర్తింపు కార్డు ఉండాలన్నారు. ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు



రాకుండా చూడాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి రాజకీయ పార్టీలకు, మిగతాది 2లో

సిగ్నల్ జంపింగ్ వద్దూ..



- యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కల్పించిన ఏసీపీ జీ. శంకర్‌రాజు
- పలు ఘటనల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు
- లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5వేల జరిమానా మూడు నెలల జైలు శిక్ష

8లో...

కాంగ్రెస్ వేవ్‌లో మల్లారెడ్డి కొట్టుకపోవడం ఖాయం

- కాంగ్రెస్ నేత రొండా మల్లారెడ్డి
- హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలుతెలిపిన పూడూరు గ్రామస్తులు
- యాదవుల వజ్రేష్ యాదవ్‌కు అండగా ఉండాలి



7లో...

బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ ప్రచారం

కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాత పార్టీ

మల్లికార్జున్ ఖారర్గే

నవతెలంగాణ-ఎల్‌బీనగర్



లాల్ బహుదూర్ శాస్త్రి ప్రధానమంత్రి పేరుపై ఉన్న నియోజకవర్గంలో మధుయాష్కి గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో అధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తెలంగాణలో సాండ్ మాఫియా ల్యాండ్, లిక్కర్ అన్ని మాఫియాలకు కేంద్రం బిందువుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు అడ్డగోలు డబ్బులు ఖర్చు పెట్టి కమిషన్లు తీసుకుంటూ తెలంగాణ ప్రజల ధనాన్ని కేసీఆర్ దోచుకున్నాడని, కేసీఆర్ అన్ని పథకాలు శాంపిల్ పథకాలు మాత్రమే అన్నారు. పేదల కు దక్కడం లేదు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఇవ్వడం మొదలు పెడితే పెర్మనెం ట్‌గా ప్రతి నెల ఇస్తూనే ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చతీస్‌ఘడ్ , మధ్యప్రదేశ్, తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ఆయన జోశ్యం చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA

ముంపు ప్రాంతాల సమస్య పరిష్కరించడంలో పార్టీలు విఫలం

వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్





నవతెలంగాణ - ముషీరాబాద్

ముంపు ప్రాంతాల సమస్యకు శాశ్వత పరిష్కారం చేయలేక అధికార, ప్రతిపక్ష పా ర్టీలు పూర్తి స్థాయిలో విఫలమవుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ముషీ రాబాద్ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచా రంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గం లోని అడిక్‌మెట్ డివిజన్ సాయిచరణ్ కాలనీ, నాగమయ్యకుంట, అజమాబాద్ బస్తీ, మేడి బావిబస్తీ, దీన్‌దయాల్ నగర్ తదితర బస్తీలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎం.దశరథ్‌కు మద్ద తుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సీపీఐ(ఎం)పార్టీ అభ్యర్థి ఎం.దశరథ్ ను గెలిపించాలని ముషీ రాబాద్ నియోజకవర్గంలో అనేక సమస్యల కోసం రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పింఛన్, భూ కబ్జాలు జరగకుండా అనేక పోరాటాలు చేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలిచి ఐదు సంవత్సరాలు అవుతున్న నియోజకవర్గంలో ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు కానీ పెన్షన్స్ కానీ మంజూరు చేయలేదని కానీ నియో జకవర్గంలో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ జరుగుతున్న హౌసింగ్ బోర్డ్ ల్యాండ్స్ కబ్జా అవుతున్న పట్టిం చుకోవడంలేదని అన్నారు.

వీటిపై సీపీఐ(ఎం) పార్టీ అనేక పోరాటాలు చేసిందని ముష రాబాద్‌లో హుస్సేన్ సాగర్ నాలా రిటైనింగ్ వాల్ కోసం పోరాటం చేసే సాధించిందని ఇండస్ట్రియల్ ఏరియా నుంచి కెమికల్ వాటర్ నాలాలో కలుస్తున్నప్పుడు పోరాటం చేసే అడ్డుకుందని తెలిపారు. వీఎస్‌టీ చౌరస్తా ట్రాఫిక్‌జామ్ అవుతుంటే రోడ్ వైండింగ్ విషయంలో అనేక పోరాటాలు చేసి సాధించిందన్నారు. అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ పార్టీ గాని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గాని ఏ ఒక్క సమస్యపై స్పందించిన దాఖలాలు లేవని వీళ్ళకి ఎలక్షన్లో ఓట్లు తప్ప సమస్యలు పట్ట వని వారు విమర్శించారు. నాగమయ్యకుంట వర్షాకాలం వచ్చిందంటే ముంపు గురవుతుందని వీటికి శాశ్వత పరిష్కారం చేయలేక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల ఆలోచన చేసి గెలి చినా ఓడిన నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) నాయకులు ఎం.దశరథ్‌ను అఖండ మెజారిటీతో గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్, ఆర్.వాణి, ఆర్.అశోక్ డివిజన్ నాయకులు జి.రాములు, ఎండి. సిరాజుద్దీన్,ఆర్. వెంకటమ్మ, డి.సైదులు, పి.లక్ష్మి , డి. వీరన్న, రాము, సాయి శేషగిరిరావు అశోక్‌రెడ్డి, సుభాషిని, బస్తీనాయ కులు శివలింగంలు పాల్గొన్నారు.

వ్యూహాలు.. ప్రతి వ్యూహాలు

(మొదటిపేజీ తరువాయి)

తరుపున కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ సభలో పాల్గొ న్నారు.

ఓటు బ్యాంక్ ఎంత..

బరిలో నిలిచిన ఇతర పార్టీలు, స్వత ంత్రుల పట్టు, ఓటు బ్యాంకు తదితర అంశా లపై అభ్యర్థులు అంచనాలు వేస్తున్నారు. ప్రధా నంగా స్వతంత్ర అభ్యర్థులపై దృష్టి సారించి ఎవరికి నష్టం జరుగుతుందనే అంశాన్ని ఆరా తీస్తున్నారు. గెలుపోటములను ప్రభావితం చేయగలిగే అంతగా ఓట్లు కొల్లగొట్టే స్థాయిలో స్వతంత్రులు ఉంటే.. వారితో ఎవరికి నష్టం జరుగుతుందో అభ్యర్థులు తెలుసుకుంటున్నారు. ఒకవేళ తమకే నష్టమని భావిస్తే స్వత ంత్రులతో మాట్లాడి తమ వైపు తిప్పుకోవడం.. ప్రత్యర్థికే నష్టం అనుకుంటే సదరు స్వతంత్ర అభ్యర్థి ప్రచారాన్ని ఉధతం చేసేలా సహకరి ంచాలనే భావనకు వస్తున్నట్టు తెలుస్తుంది.

ఎన్నికల మంత్రాంగం..

అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికల యంత్రాంగంపై దష్టి సారించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు ఉంటాయి.. అక్కడ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రధాన అనుచరులతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను బేరీజు వేస్తూ అం దుకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుం టున్నా రు. ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయ కులకే బాధ్యతలు అప్పగించి రోజూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తాము గెలిస్తే చేసే పను లను ఆయా నాయకులకు వివరించి ఓటర్లకు చేరవేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు.

బలం.. బలహీనతలపై ఆరా

ప్రజల్లో విస్తతంగా పర్యటిస్తున్న అభ్య ర్థులు.. తమ గెలుపునకు కలిసొచ్చే ఏ అంశా న్నీ విడిచి పెట్టకుండా సమీక్షిస్తున్నారు. ప్రచా రానికి నాలుగు రోజుల సమయమే ఉండ టం తో అనుచరులతో వ్యూహ, ప్రతివ్యూ హాలపై చర్చిస్తున్నారు. ఏ గ్రామం, ఏ మం డలం, ఏ డివిజన్‌లో ఎక్కువ ఓట్లు వస్తాయి.. ఎక్కడ తక్కువగా పోల్ అవుతాయనే లెక్కలు వేసుకు ంటున్నారు. బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓట్లను కొల్లగొట్టేం దుకు ఏ నాయకుడిని తమ వైపు తిప్పుకోవాలి, అక్కడ ప్రచారం ఎలా చేయాలనే అంశంపై చర్చి స్తూ.. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి బలం, బలహీనతలపై కూడా దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో దాదాపు నాలుగు నియో జకవర్గాల్లో బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య పోటీ ఉండగా, కుత్బుల్లాపూర్‌లో మాత్రం త్రిముఖ పోటీ ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా హోరాహోరీగా పోరాడుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళి పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగీ తన విలువైన ఓటు వినియోగించాలని, ఏవైనా సం దేహాలు ఉంటే నివత్తి చేసుకోవాలని సూచిం చారు. పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇతర జిల్లాల నియోజకవర్గం నుంచి వచ్చి మేడ్చల్- మల్కాజిగిరి లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఐడీఓసీలో ఓటు హక్కు వినియో గించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియో గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి వంశీ మోహన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

పద్మారావు గెలుపునకు కృషి చేస్తాం..



నవతెలంగాణ-ఓయూ

పద్మరావు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజానేత పద్మరావు అని బీఆర్ఎస్ సీనియర్ నేత రాం చందర్ అన్నారు. శుక్రవారం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలోని డిప్యూటీ స్పీకర్ పద్మరావుకు మద్దతుగా ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపిస్తాయన్నారు. ఎన్నో సంవత్సరాలు ఇక్కడ అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చిన నేత అన్నారు. అందుబాటులో ఉండటం, ఆదుకోవడం ఆయనకే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, హేమ కిరణ్ గౌడ్, స్థానిక మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

ఫామ్ హౌస్ సీఎంను ఓడించాలి

- అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటుంది
- సినీనటీ విజయశాంతి



నవతెలంగాణ-ఓయూ

నెలకు 4 లక్షల జీతం తీసుకుంటూ ప్రజలకు సేవ చేయకుండా ఫామ్ హౌస్, ప్రగతి భవన్‌లో నిద్రపోతున్న సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో గుడ్‌బై చెప్పాలని సినీ నటీ కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి అన్నారు. శుక్రవారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని జరిగిన రోడ్డుషో లో ఆమె కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్‌కు మద్దతుగా ప్రసంగించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. 2 సార్లు సీఎం కేసీఆర్‌కు ఓటు వేసిన మీరు ఈ సారి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. గతంలో కాంగ్రెస్ అన్ని పథకాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తే నేడు కేసీఆర్ కాంగ్రెస్ వస్తే అభివృద్ధి జరగదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉద్యమ కారులను అన్ని వర్గాలను నమ్మించి గొంతు కోసిన కేసీఆర్‌ను ఓడించకుంటే అవినీతి రెట్టింపు అవుతుందన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవితను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు.

అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుట్టలో 10 వేల డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ అని, స్థానికునికి తొలిసారిగా సీటు వచ్చిందని గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేస్తాన న్నారు. అడ్డగుట్టలో 50 పడకల ఆస్పత్రి ఎక్కడ అని, దళిత సీఎం, దళిత, బీసీ బంధులు ఎక్కడ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ ఆదం ఉమాదేవి, అదం విజయ్, కొండల్, కె.శ్రీనివాస్, సాగర్, శిల్పా చారితో పాటుగా స్థానిక కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు, భారీగా తరలివచ్చారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి..

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్‌లోని ముస్లీం వక్ఫ్ బోర్డ్, సెంట్రల్ వ్యూ అపార్టుమెంట్, బోయిగూడ, సున్నం బట్టీ, ఫ్లోరా హెూటల్, కేటీఆర్ పార్క్ ప్రాంతాలలో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా మంత్రికి శాలువాలు, పూలమాలలతో సత్కరించి మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, శ్రీనివాస్, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్, వెంకట్, నర్సింగ రావు, లంక రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బాలాపూర్ బస్తీ, రామకృష్ణ నగర్, ఆజం బహదూర్ నగర్ (ఖైరతాబాద్ డివిజన్)లో స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పీజేఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయ రెడ్డి తెలియజేశారు. కార్పొరేటర్‌గా ఉన్నప్పుడే రామకృష్ణనగర్ బస్తీ వాసులకు పట్టాలు ఇప్పించి కమ్యూనిటీ హాల్‌తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్‌ల ముందు వచ్చిపోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ,పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని (సోమాజీగూడ డివిజన్) శుక్రవారం ఎమ్మెస్ మక్త, రాజ్ భవన్ ఎదురుగా ఉన్నటువంటి మసీదు వద్ద నమాజ్ తర్వాత ముస్లిం మైనార్టీ సోదరులను చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పి విజయ రెడ్డి, కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు .

చేనేతను ఆదరించి ప్రోత్సహించండి



నవతెలంగాణ-బంజారా హిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 కళింగ కల్చరల్ హాల్‌లో చేనేత పట్టు ఉత్పత్తుల ప్రదర్శన షురూ చేశారు. శుక్రవారం చేనేతను ఆదరించి ప్రోత్సహించాలని గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో కళింగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ - సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్ర ప్రదర్శన నగర సామాజిక వేత్త బినా మెహతా, నిర్వాహకులు జయెష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికీ వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటితరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయెష్ మాట్లాడుతూ ఈ నెల 29 వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరీయల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- దేవి గార్డెన్ అపార్టుమెంట్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ-ఓయూ

హబ్సీగూడ డివిజన్ దేవి గార్డెన్ అపార్టుమెంట్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బండారి అఖిల్ రెడ్డి, హబ్సీగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ చారి, సోమిరెడ్డి, సంజయ్ జెన్ పాల్గొన్నారు. దేవి గార్డెన్ అపార్టుమెంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి కాలనీ వారి మద్దతు కోరారు. సానుకూలంగా స్పందించిన దేవి గార్డెన్ అసోసియేషన్ సభ్యులు తమ పూర్తి మద్దతు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశ ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన తొమ్మిది నెలలో రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కరపత్రాల రూపంలో పంపిణీ చేస్తూ, ఈనెల 30న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకొని కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోదేవి గార్డెన్ అపార్టుమెంట్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభ వాయిదా

నవతెలంగాణ-కంటోన్మెంట్

శనివారం పరేడ్ గ్రౌండ్‌లో జరగాల్సిన ముఖ్యమంత్రి సభ వాయిదా పడింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేల గెలుపు కోసం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో సభకు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కాగా అనూహ్యంగా చివరి నిమిషయంలో సభ రద్దు అయింది. వర్షంకారణంగా శనివారం జరగాల్సిన సభను రద్దు చేసినట్లు పార్టీ అధిష్టానం నిర్ణయించింది. పోలింగ్ సమయం దగ్గరపడుతున్న కేసీఆర్ స్పీడు పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికేదాదాపు 80కి పైగా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ పేరుతో బహిరంగసభలు నిర్వహించారు. వర్షం కారణంగా సభ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే మైనారిటీల సంక్షేమం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ శ్రీ నగర్ కాలనీలోని మసీదు ఈ-హుస్సేని దగ్గర శుక్రవారం జుమ్మాలో పాల్గొని మైనారిటీ సోదరులు అందరికి సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మైనారిటీ పథకాలు గురించి తెలియజేస్తు మేనిఫెస్టోలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అప్పుఖాన్, ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, సోమాజీగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, తధితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

HON'BLE JUNIOR CIVIL JUDGE CUM III ADDL. JUNIOR CIVIL JUDGE CUM – XIV ADDL. METROPOLITAN MAGISTRATE ,MEDCHAL –MALKAJGIRI DISTRICT, AT : KUKATPALLY
OS. NO. 562 Of 2023

Between
Karredla Pardha Saradhi Rao and others …. PLAINTIFFS
AND
Tahasildar
Kukatpally mandal,
And another …. DEFENDANTS
To
All Concerned

NOTICE

Please take notice that the above plaintiff filed above case for declare them as legal heirs of LATE K.NAGA SURYAVATHI and the said case is posted to 04-12-2023 for your appearance and filing counter before the Hon'ble Junior Civil Judge cum III addl. Junior Civil Judge cum – XIV addl. Metropolitan Magistrate,Medchal –Malkajgiri District at Kukatpally Date 04-12-2023 at 10-30 A.M. either in person or through an advocate , in case if you fail to appear before the above Hon'ble Court on the said date and time ,the matter will be heard exparty

SCHEDULE OF PROPERTY

All that the Flat bearing Flat No. 7(First Floor), LIG Block No. 9,under phase IV at Kukatpally, Ranga Reddy (Medchal –Malkajgiri) District Municipal No. 15-31-IVL-9/7Plinth area 300.26 Sq.Feet, U.D.S 25.05 Sq.Yds.
and bounded by:North : LIG BLOCK NO.9, FLAT NO. 6
South : OPEN TO SKY
East : OPEN TO SKY
West : LIG BLOCK NO. 9 FLAT NO.8

//BY ORDER OF THE COURT//
By
G.Ramashankar
Advocate
12-1/5,Teegala Ram Reddy Colony, Badangpet (v),Saroornagar(m) R.R.District-058, Ph:7032251997

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No.4939 OF 2023

Between:
Smt.K.Pushpa .....Plaintiff
And
1.K.Hanumantha Reddy
2.Al Concerned .....Defendants
To,
All Concerned .....Defendant

Take notice that the above case in O.S.No. 4939 of 2023 filed by the plaintiff for declaration, to declare the plaintiff **(Smt. K. Pushapa)** and the defendant **(K. Hanumantha Reddy)** are the legal heirs of the deceased late **K. Manikantha Reddy**, who died on **26-06-2015**. If anybody objects the same appear before the above mentioned court on **01-12-2023.**
Therefore, you please appear before the said court on **01-12-2023 at 10.30.A.M.** either in person or through an advocate, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
SD/-
M.W.R. JAYAKAR
ADVOCATE
#Flat No. 402, 2-3-685/5 & 5/1, Puran Shanthi Sheela Homes, Amberpet, Hyderabad-13
Counsels for the Plaintiff
Cell:9848068874

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE AT: L.B. NAGAR, RANGA REDDY DISTRICT
O.S.No.1552 of 2022

Between:
Katna @ Alli Sumithra Devi &another. ... Plaintiffs
AND
Alli Mallaiah & Others ...Defendants

NOTICE/SUMMONS

D6. T.Venkata Shiva Reddy S/o T. Thirumala Reddy Aged about 63 years, Occupation: Business R/o D.No.540, Vivekananda Nagar Colony.Kukatpally, Hyderabad.
D7. K. Prakash Reddy S/o K. Shiva Reddy Aged about 55 years, Occupation: Pvt.Employee R/o LIG-704, KPHB Colony, Hyd
D8. Mr. Johngir Mohd S/o Mohd Aziz Aged about 48 years, Occupation: Business R/o H.No.6-3-1240/66, MS Maqt, Hyderabad.

Please take notice/Summons that the above named plaintiffs have filed the above suit for partition and separate possession. As per the direction of the Hon'ble court the plaintiffs are publishing the notice in O.S. No.1552 of 2022 and it is posted on 21-12-2023 for your appearance.

Therefore, make it convenient to present yourself either in person or through an advocate before Hon'ble IX Additional District Judge Cum Additional Metropolitan Sessions Judge's Court at LB Nagar at 10.30am failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. VENKATESHWAR RAO,
Advocate
Mobile: 9703981344
(COUNSEL FOR THE PLAINTIFFS)

---

aIN THE COURT OF THE HON'BLE 3rd ADDL DISTRICT & SESSION'S JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT :KUKATPALLY
G.W.O.P.NO. 21 OF 2023

Between:
Mr.Turlapati Ravi Kumar Sharma .....PETITIONER
AND
To Whom so it may be concerned .....RESPONDENTS
To,
To Whom so it may be concerned

NOTICE

Whereas the petitioner above named has filed a Petition U/sec. 8 of Hindu Minority and Guardianship Act-1956, praying the above named Hon'ble court to accord permission in his favour for selling the subject house property bearing H.No.1122/EWS (M.C.K.No.30-1122) admeasuring 67.48 Sq.yards or 56.41 Sq.mtrs., situated at K.P.H.B.Colony, Kukatpally village, Balanagar Mandal, Kukatpally Municipality, Ranga Reddy District now Medchal-Malkajgiri District belonging to his minor son viz T. Pavan kumar in the capacity of his natural father/next friend.

The above mentioned Hon'ble court directed to publish notice of the said petitioner in Nava Telangana Telugu Daily news paper the said case stands posted in the above court on 15.12.2023.

Whom so it may be concerned, please take notice that if anybody is interested in the subject matter of the petitioner they are hereby directed to appear before the said court on 15-12-2023 at 10:30 A.M. and put forth their objections if any. In default the case will be heard and determine in their absence.

// BY ORDER OF THE COURT //
SD/-
K.KOTESHWAR RAO
ADVOCATE
#H.No.1-95/1A,Bhavani Nagar, Nacharam, Medchal-Malkajgiri District,Hyderabad, T.S.
Ph: 9951275924.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S. No. 4372 OF 2023

BETWEEN:
1.Smt.Gorenti Yadamma and others .....Plaintiffs
AND
1.The Deputy Commissioner, GHMC and another .....Defendants
To,
To whomsoever it may be concerned

Take notice that the Plaintiffs have filed the above suit for Declaration of Legal Heirs of Late **G. Laxma Reddy** vide **O.S. No. 4372 of 2023** on the file of the Hon'ble XIX Junior Civil Judge, City Civil Courts at Hyderabad against you and other Defendants, and the suit is posted on **15-12-2023** for your appearance, make it convenient and attend the above case before the above Hon'ble Court on **15-12-2023 at 10:30,** or else the Hon'ble court will proceed on merits and pass orders as per records available.

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
S.VIJAY PRASHANTH
ADVOCATE
Off:1-7-204, Road No.13, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad, Mobile: 9848040508.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR
O.S.No. 867 of 2023

Between :
1.Smt.Madiraju Vaidehi & another .....Plaintiffs
And
1.The Tahsildar,Abdullapurmet Mandal,R.R.District.
2. All concerned .....Defendants
To,
All concerned

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Mallela Vijaya Kumari W/o. M.Venkateshwara Rao who died on 09-12-1999 and further declare that the plaintiffs are absolute owners and possessors of the Suit Schedule Property. The above suit is posted on 15-12-2023. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court on 15-12-2023. at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of land bearing Plot No.20, admeasuring 222 Sq.yards out of 444 Sq.Yards or 371.22 Sq.Mtrs., in Survey No. 95, Situated at Kawadipally Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, bounded by:

BOUNDARIES FOR ENTIRE LAND

North : 40' Wide Road
South : Plot No.19
East : 30 Wide Road
West : Plot No. 1

// BY ORDER OF THE HON'BLE COURT//
M/S.V.SHESHAGIRI RAO
ADVOCATE,
Plot No.98/A, H.No.2-4-846/1 Road No.8, Samathapuri colony, Opp: New Nagole, Kothapet, Hyderabad, Cell :9440742794
Counsel for plaintiffs

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE R.R. DISTRICT AT : L.B. NAGAR
O.S No. 550 OF 2022

Between:
Tirumani @ Balshetti Vitalaiah & Another .....Plaintiffs
AND
Tirumani @ Balshetti Srisailam & Others .....Defendants

NOTICE

To,
1) RAJ KUMAR OHATKAR, S/o. Late B.Ohatkar,R/o.H.No.4-1-1236 /1, King Koti Road, Hyderabad.
2) AMBER OHATKAR, S/o. Late B.Ohatkar, R/o.H.No.4-1-1236/1, King Koti Road, Hyderabad.

Please take notice that the Plaintiffs herein had filed the above suit for Partition and Separate Possession in respect of the suit schedule property against the Defendants and the said matter is posted to **12.12.2023** for your appearance.

Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.

Hence, this notice.

(BY ORDER OF THE COURT)
AKULA MAHESH KUMAR
ADVOCATE
Flat No.206, 2nd Floor,Indra Dhanush Apartments, Beside Axis Bank, Road No.2, Banjara Hills, Hyderabad-34, Cell: 98489 33536

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
I.A.No. 677 of 2023
IN
O.S.No. 173 of 2022

BETWEEN:-
Smt.B.Majulatha .....Petitioner/Defendant No.1
And
Smt.B.Maheshwari ...Respondent/Defendant
B.Rajashekar Reddy and others ...Respondents/Defendants
To,
Mula Manik Rao S/o Late Mula Ambadas Aged about Major, Occ: Business, R/o.H.No.16-11-591/1/A, School, Dilshuknagar, Sripuram Colony. Hyderabad-500036. ...Respondent No.6 /Defendant No.7

Please take notice that the above named Petitioner/Defendant No.1 filed the above petition praying this Hon'ble Court to give a direction to the Respondents/Defendant Nos. 4 to 7 to deposit their respective monthly rents to the credit of the above case and the same is posted to **19-12-2023 at 10.30 a.m.** before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court either in person or through Advocate. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
DEEKONDA RAVINDER
ADVOCATE
Flat No. 104, First Floor. Lorven Complex, Chaitanyapuri, DSNR. Hyderabad - 60.

CHANGE OF NAME

I,యు. ధనమ్మ W/o యు.హరినాత్. 2-49 సప్తగిరి కాలనీ రాడ్ నెంబర్ 5 నారపల్లి మండలం ఘట్కేసర్ జిల్లా మేడ్చల్ మల్కాజ్గిరి , నా పేరును యు. లలిత W/o యు. హరినాత్ మార్చబడింది.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE-CUM-IV ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE-CUM-I ADDITIONAL FAMILY COURT, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.No.30 OF 2023

BETWEEN:
MASETTY SWAROOPA .....PLAINTIFFS
AND
CHAKALI SATTAIAH And others .. DEFENDANTS/
To,
D-8 K.Narsimha Reddy @ Nasanpalli Narsimha Reddy, S/o Ramchandra Reddy, Aged about 47 years, Occ: Real Estate Business, R/o H.No.1-14, Balred dyguda, Cheemaldari, Vikarabad District — 501 111, Presently R/o Plot No.6, Jayana gar, Bowenpally, Balanagar Mandal, Medchal-Malkajgiri District. ... Defendant No.8

NOTICE

The Plaintiffs herein had filed the above suit for Declaration to declare the title of Plaintiff, Declaration of Registered Sale Deed vide Document bearing No.4556/2022, Dated 18.08.2022 and Registered Irrevocable General Power of Attorney vide Document bearing No.22/2011, Dated 10.06.2011 as null and void and Perpetual Injunction and Consequential Relief in respect of Suit Schedule Property. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 06.12.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- A.KESHAVA REDDY,
Advocate
H.No.3-4-129/A, Street No.6, Barkatpura, Hyderabad.
Phone:9246534757
Hyderabad City Court notice

IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM-III ADDL.. METROPOLITAN.MAGISTRATE R.R. DISTRICT COURTS AT: L.B.NAGAR
O.S.NO: 1378 OF 2021

BETWEEN:
M.V.RKrishna Rao, S/o.M.Nana Rao .....Plaintiff
AND
M.Govardhan Chary, S/o Late M.Dhanraj & 2 others .....Defendants

NOTICE TO DEFENDANT NO.1 AND DEFENDANT NO.2

1.Sri.M. Govardhan Chary, S/o Late M. Dhanraj, aged about 37 years, Occ: Business, R/o.H.no: 18-8-452/B/165, Bayyalal Nagar, Uppuguda, Hyderabad-500053. **(DEFENDANT NO.1)**
2.Vanga Vijay Bhaskar Reddy, S/o/ Late V.Dharma Reddy. aged about 44 years, Occ: Business,R./o.H.no 1-67, Karmanghat Village, Saroor nagar Mandal, RR District-500079. **(DEFENDANT NO.2)**

Sirs

Take notice that, the above Suit filed for declaration, cancellation of Sale Deeds by my Client against you and another in respect of all that Plot which is morefully described in the Schedule hereunder is adjourned to **13-12-2023** for your appearance before the Hon'ble Court by **10:30 A.M.** either by you personally or through your authorized Representative failing which appropriate Orders will be passed against you by the Hon'ble Court.

All that open plot of land, bearing plot no 419, adm. 300 Sq. Yards equivalent to 250.83 Sq. Mts, forming part of land bearing Sy.Nos: 27 & 28, situated at Nandi Hills, Meerpet Village, Saroornagar Revenue Mandal, (at present Balapur Mandal, under Meerpet Municipality, within the Registration District Ranga Reddy, at L.B. Nagar, Ranga Reddy District, is bounded on:, **NORTH:** Plot No.420. **SOUTH:** Plot No.418, **EAST** 30 ' Wide Road,**WEST:** Plot No.443.

Hence this Notice of date of hearing.DATE: 24-11-2023
Ranga Reddy District.

S.BHAGESHWAR RAO
S.SURESH KUMAR
ADVOCATES
1-3-176/35/22/7, Bhagyalakshmi Nagar, Kavadiguda, Hyderabad-80
Cell: 9848512753
(Counsel for Plaintiff)

గాంధీని గెలిపించాలి...



- మధవరం రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, రిక్షా పుల్లర్స్ కాలనీ మసీదు దగ్గర గొట్టుముక్కల భాస్కర రావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీ గెలుపుకై మసీదు దగ్గరికి వెళ్లి కరపత్రం అందజేశారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరేకపూడి గాంధీని గెలిపించాలని ముస్లిం మైనార్టీ సోదరులను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కారారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టిన సీఎం కేసీఆర్



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని కూకట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్‌లోని ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావులు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు మాట్లాడుతూ గత 60 ఏండ్లుగా చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసి చూపించామన్నారు. ఇప్పుడు ఏదో వచ్చి అది చేస్తాం, ఇది చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో ఎక్కడైనా 2000 పింఛన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. 24 గంటలు విద్యుత్ ఇస్తున్నారా అని సవాల్ విసిరారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో అందుకు నిదర్శనమే ఇటీవల జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న పురస్కారాలు చూసి తెలుసుకోవాలని అన్నారు. మళ్లీ ఇదే అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ ఉండాలన్నారు. తనను కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారీ టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : ఈ నెల 30 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్, రామారావు నగర్, న్యూ రామారావు నగర్‌లలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు, స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకి మద్దతుగా, మూసాపేట్ డివిజన్ లో ఆయన సతీమణి లక్ష్మీబాయి, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి కృష్ణారావు గెలుపు కొరకు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, ఎంతో మంది అర్హులైన లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



- కాంగ్రెస్ యువ నాయకులు కె.పి. విశాల్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డిసెంబర్ 3 తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ యువ నాయకులు కె.పి. విశాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మోడీ బిల్డర్స్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ మాట్లాడుతూ గతంలో వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మోడీ బిల్డర్స్ నీటమునిగేదని, ఉన్నతాధికారులతో మాట్లాడి కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం చేయించామన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి కోలన్ హన్మంత్ రెడ్డిని గెలిపించాలని తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సమ్మిరెడ్డి, శంకర్‌రావు, బుచ్చిబాబు, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధిని చూసి ఓటేయండి



- ప్రతిపక్ష నాయకుల మాటలకు మోసపోవద్దు
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 132-జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించిన పెరిక (పురగిరి క్షత్రియ) ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల నుంచి జనపనారతో బోరా (రెండు వైపులా మూతులు ఉన్న గోనె సంచి) లను తయారుచేసి వ్యాపార నిమిత్తం ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి ధాన్యం, వజ్ర వైడూర్యాలు వంటి వస్తువులను తరలిస్తూ ఎనలేని గుర్తింపు తెచ్చుకున్న కులస్తులు పెరిక వారన్నారు. అయితే గత పాలకులు - ప్రభుత్వాల నిర్లక్ష్యంతో జనపనారపై ఎటువంటి సబ్సిడీ లేకపోవడంతో ఈ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య తగ్గిందని అయితే కులవృత్తులను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధిని పెంచేందుకు సీఎం కేసీఆర్ బీసీ బంధు ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ పెరిక సంఘం అధ్యక్షులు వూట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి ఎం.రాజు, సభ్యులు సైదులు, శ్రీనివాస్, డి.సురేష్, డి.క్రిష్ణ, బి.వెంకటేశ్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 - జీడిమెట్ల డివిజన్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో గత తొమ్మిది ఏండ్ల కాలంలో ఏమి అభివృద్ధి జరిగింది అని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులకు నేడు కొంపల్లిలో శరవేగంగా జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కనిపించడం లేదా..? బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. మీ ప్రతిపక్ష పార్టీలు 75 ఏండ్లలో తెలంగాణ ప్రాంతాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకుండా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు మన సమస్యలను తీర్చి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగే బీఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయానందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నీటి మీద రాతలని అవి ఎప్పుడు నిలువవని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గాజుల రామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ (ఏ,బి,సి,) ఎన్టీఆర్ నగర్ (ఏ,బి,) బేకరీ గడ్డ, సుభాష్ చంద్రబోస్ నగర్ (ఏ,బి,) రోడా మేస్త్రి నగర్ - బి, ఇందిరానగర్ (ఏ,బి,) చంద్రగిరి నగర్, అంబేద్కర్ నగర్, లెనిన్ నగర్, ఉమాదేవి నగర్, ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలోనే తెలంగాణ రాష్ట్రం దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చెందిందని, రాష్ట్రం అభివృద్ధి అనేది ఏ ఒక్క ప్రాంతానికి పరిమితం కాదన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీకి మరో మారు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దొండేటి విజయరామ్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: తెలంగాణ రాష్ట్రంతో పాటు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సంక్షేమ ఫలాలు అందరికీ అందాలంటే కారు సర్కారు మళ్లీ రావాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఇందిరాగాంధీ నగర్, ఆదర్శనగర్ ఎన్టీఆర్ విగ్రహం, గుడెన్ మెట్, సుమిత్ర నగర్, గిరినగర్ టెంపుల్ లేన్, బీజేఆర్ నగర్, రంగారెడ్డి నగర్, ఓం జెండా, పంచశీల కాలనీ, జీశాన్ బస్తీ, దావూద్ బస్తీ, వెంకటరామిరెడ్డి నగర్ చర్చి లైన్, వసతి నవ్య అపార్ట్‌మెంట్, విజయనగర్ కాలనీ, నందానగర్ ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తూ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య, బీఆర్ఎస్ శ్రేణులు, పలు కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ వైఎస్ఆర్ అభిమానులు ఆధ్వర్యంలో ఎన్నికలలో ఎమ్మెల్యే కే.పి వివేకానంద్ కే తమ మద్దతు అని శుక్రవారం ఏకగ్రీవ తీర్మానంను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ అభిమానులు మాట్లాడుతూ తమ కాలనీల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అలాగే తమ కాలనీ వాసులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏకగ్రీవ తీర్మానం తెలిపిన వారు ఏవీ రెడ్డి, ఆర్‌కే నాగార్జున రెడ్డి, ప్రదీప్, వేణు, సైదా రెడ్డి, నరసయ్య, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం చేయూత

- మర్రి రాజ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి చేయూత నిస్తుందని బీఆర్ఎస్ మల్కాజగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలో ఆరెకటిక సామాజిక వర్గం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆరెకటికల అభ్యున్నతకి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు మద్దతు తెలియచేసిన అరె కటిక సంఘం సభ్యలకు ధన్యవాదాలు తెలిపారు. తనను గెలిపిస్తే మీ సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు (కన్నారావు), అరె కటిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

28న 'సంకల్ప్ దివస్ 2023' సెలబ్రేషన్స్





నవతెలంగాణ-సిటీబ్యూరో

భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆతిథ్య సంస్థల్లో ఒకటైన సుచిర్ ఇండియా సీఎస్ఆర్ విభాగమైన సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 'సంకల్ప్ కిరణ్ పురస్కార్' అవార్డు. మానవతావాది, ప్రముఖ వ్యాపార వేత్త లయన్ డాక్టర్ వై.కిరణ్ జన్మదినం సందర్భంగా 'సంకల్ప్ దివస్' ప్రతి ఏడాదీ నవంబర్ 28వ తేదీన జరుపుకుంటారు. ఈ ఏడాది సంప్రదాయ వేదిక, శిల్పారామంలో జరిగే ఒక అద్భుతమైన కార్యక్రమం ఇది. వ్యాపారం, ప్రాజెక్ట్‌తో 365-రోజుల బిజీ లైఫ్‌లో ఒక రోజును తీసివేయడం, సమాజంలో భాగం కావడం వల్ల వ్యాపార సంస్థలు ఏడాదిలో మిగిలిన రోజులు కొనసాగుతాయి. దీన్ని దష్టిలో ఉంచుకుని, మేం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రతి ఏడాదీ నవంబర్ 28వ తేదీని సంకల్ప్ దివస్‌గా ప్రకటించాలని నిర్ణయించుకున్నాం. ఇది దార్శనిక స్ఫూర్తికి సంబంధించిన వేడుక. సంకల్ప్ దివస్‌లో ఒక రోజు కార్యకలాపం సాధారణ ప్రజానీకం, కార్పొరేట్‌లు సమాజంలో అంతర్భాగంగా మారడానికి, ఇతరులను తమ దినచర్య నుంచి కొంత సమయం వెచ్చించి సమాజానికి తిరిగి అంకితం చేసుకునేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. వార్షిక వ్యవహారాన్ని సాధారణ బాష్‌గా జరుపుకోవడానికి బదులుగా, సుచిరిండియా ఫౌండేషన్ సమాజంలోని వివిధ ప్రముఖుల సేవలను గుర్తిచి వారిని సత్కరిస్తుంది. అన్నా హజారే, సుందర్ లాల్ బహుగుణ, సందీప్ పాండే, డాక్టర్ ప్రకాష్ ఆమ్టే, డాక్టర్ మందాకిని ఆమ్టే, మహేష్ చంద్ర మెహతా, జాకిన్ అర్పుతం, చండీ ప్రసాద్ భట్, కులందై ఫ్రాన్సిస్, డాక్టర్ కిరణ్ బేడి, నఫీసా అలీ లాంటి గొప్ప సామాజిక కార్యకర్తలను 18 ఏండ్లలో సత్కరిస్తున్నారు. ఈ ఏడాది, పద్మవిభూషణ్ మేరీ కోమ్, భారతీయ ఒలింపిక్ బాక్సర్, రాజకీయ నాయకురాలు, మాజీ పార్లమెంటు సభ్యురాలు, రాజ్యసభ సభ్యురాలు మేరీ కోమ్‌కు 'సంకల్ప్ కిరణ్ పురస్కార్ 2023' అవార్డుకు అందజేయనున్నారు. మేరీ కోమ్ ప్రపంచ అమెచ్యూర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను ఆరుసార్లు గెలుచుకున్న ఏకైక మహిళ. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ వై.కిరోన్, ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సుచిర్ ఇండియా మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం కషి చేసే వ్యక్తులు మనలో చాలా మంది ఉన్నారని, ఈ సంకల్ప్ అవార్డులు వారి గొప్ప పనిని గుర్తించి వారిని మరింత చేయడానికి ప్రోత్సహించే ప్రయత్నం అన్నారు.

కాంగ్రెస్‌కి ప్రజల్లో అనూహ్య స్పందన



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతిరోజు నిరంతరాయంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి పాదయాత్ర కొనసాగిస్తున్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న సాయి నగర్ కాలనీలో ప్రతి వీధికి ప్రతి ఇంటికి వెళ్లి మన కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులను తెలియజేసి కాంగ్రెస్ పార్టీ హామీలను ఒక్కొక్కటిగా విడమరిచి చెప్పి నాయకులను గెలిపించుకోవాలని తెలియజేశారు. కాలనీ వాసులందరూ కాంగ్రెస్ పార్టీ మీద మన ఎమ్మెల్యే అభ్యర్థి మీద చాలా మంచి అభిప్రాయం ఉందని, ప్రజల్లో అనూహ్యస్పందన లభిస్తుందని, అలానే ఎన్నికలలో హనుమంత్ రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్, ప్రేమ్ కుమార్, నరసింహ యాదవ్, నరసింహా రెడ్డి ప్రవీణ్, బక్క రఘు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కారు.. గుర్తుకే మీ ఓటు వేయండి



- బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి
- మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికల వేళ అభి చేసిన కేసీఆర్, తెలంగాణ సర్కార్, కారు గుర్తు కే మరో మారు మీ ఓటు వేసి ఆశీర్వదించండి.... కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి అల్వాల్ సర్కిల్ ఇందిరా గాంధీ చౌరస్తాలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ సహకారంతో మల్కాజిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. మూడవ సారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీముందుకు వచ్చిన మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆశీర్వదించండని కోరారు. ఈ నెల 30న జరిగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తు ఓటేసి గెలిపించండని విజ్ఞప్తి చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ద్వారా అనేక మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు విని మోసపోవద్దన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కార్పొరేటర్లు వచ్చి ఏది అడిగినా సీఎం కేసీఆర్ గాని, నేను కాదనలేదు, అవసరమైన నిధులు ఇచ్చి సహకరించామని తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, మర్రిరాజశేఖర్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపండి, ఆయన అభివృద్ధి చేసి చూపెడతాడని కేటీఆర్ ప్రజలకు , కార్యకర్తలకు సూచించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కష్టించి, బీఆర్ఎస్ విజయం కోసం పని చేయాలని సూచించారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకు వెళతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, సునీత రామ్ యాదవ్, ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్‌తో పాటు భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ ఈస్ట్ ఇందిరాల నెహ్రూ నగర్ దయానందనగర్ తదితర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి మర్రి మమతారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్, హనుమంతరావు, చిట్టిబాబు, అనిత తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

- కార్పొరేట్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆరేకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవితో కలిసి, డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ, బస్తీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

- అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్ ధర్మారెడ్డి కాలనీ రోడ్ నంబర్ వన్ ధనలక్ష్మీ సెంటర్‌లలో బండి రమేష్ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను వివరించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కల్తీ పరిపాలనాని తరిమికొట్టాలన్నారు. దొర పాలనా పోయి ప్రజా ప్రభుత్వం రావాలన్నారు. ఈ ప్రచారంలో నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టు ముక్కల వెంకటేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు రజిత, అరుణ, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

వజ్రేష్ యాదవ్‌ను ఆరు గ్యారంటీలే గెలిపిస్తాయి

- కాంగ్రెస్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు టి.ఆర్.రవీందర్ గౌడ్



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్‌ను కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే గెలుపిస్తాయని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు టి.ఆర్. రవీందర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుందన్నారు. 70 నుంచి 80 సీట్లు గెలుస్తుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎం కావడం పక్కా అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ నాయకులు నగేష్, యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, మన్నే శంకర్, వెంకట్రామిరెడ్డి, సురేందర్‌గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని ఘోరంగా ఓడించాలి



- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్

నవతెలంగాణ-జవహర్‌నగర్

మేడ్చల్ జిల్లాతో పాటు పలు ప్రాంతాలల్లో భూ కబ్జాదారులతో మీలాఖత్ అయ్యి భూములు కొళ్లగొడుతున్న మంత్రి మల్లారెడ్డిని ఓడించి సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలిపించాలని ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదేండ్లుగా పరిపాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వకుండా పేదలను మోసం చేసిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతూ, చెరువుల వద్ద కావేడిలు నిర్మించి దళితుల భూములు గుంజుకుంటున్న మంత్రి మల్లారెడ్డిని ఓడించాలన్నారు. విద్యా వ్యాపారం చేస్తూ పేదలను విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ టీసి,తోటపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జవహర్ నగర్ మాజీ ఉప సర్పంచ్ రావల్ కోల్ నర్సిహ్మా గౌడ్, కాప్రా మండల సీపీఐ కార్యదర్శి దర్శనం యాదగిరి, సహాయ కార్యదర్శి మోతె రాజేశ్వరి, ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు పెద్దమెతరీ లక్ష్మణ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప, ఏఐటీయూసీ నాయకులు ఎల్లయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు కవిత, మల్లిక, సేహ్నా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహులు, మహిళ సంఘం నాయకురాలు టి. వెంకటమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వేవ్‌లో మల్లారెడ్డి కొట్టుకపోవడం ఖాయం

- కాంగ్రెస్ నేత రొండా మల్లారెడ్డి
- హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పూడూరు గ్రామస్తులు
- యాదవుల వజ్రేష్ యాదవ్‌కు అండగా ఉండాలి



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వేవ్ కొనసాగుతోందని ఆ వేవ్‌లో మంత్రి మల్లారెడ్డి కొట్టకపోవడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఆర్.మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని పూడూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్.మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి డబ్బులు, నొట్ల కట్టలను నమ్ముకుంటే తాము కార్యకర్తలను, ప్రజలను నమ్ముకొని ఓట్లు అడుగుతున్నామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి ఎలాగైనా గెలవాలని నోట్ల కట్టలు వెదజల్లుతుంటే ప్రజలు ఆ డబ్బులు తీసుకొని కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు తలుచుకుంటే ఇందిర గాంధీ, ఎన్టీ రామారావు లాంటి హేమా హేమీలనే ఓడించారని ఇందులో మంత్రి మల్లారెడ్డికి మినహాయింపు ఏం లేదని వెల్లడించారు. తోటకూర వజ్రేష్ యాదవ్‌కు యాదవ సోదరులంతా అండగా ఉండాలన్నారు. ఓటును బీరు, బిర్యానీ, వెయ్యి, రెండు వేలకు అమ్ముకోవద్దని మోసపోతే గోస పడతామని ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మల్లెల కృష్ణ,నాగేశ్వర్ రావు,అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ఖాయం : నీరుడి శ్రావణ్

మేడ్చల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ విజయం ఖాయమని పూడూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీరుడి శ్రావణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం గ్రామ పరిధిలో మండల అధ్యక్షుడు రమణారెడ్డితో కలిసి ఇంటింటికీ తిరుగుతు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.15వేలు, రైతు భరోసా, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఆర్థిక సాయం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి స్థలం, ఇల్లు కొట్టుకోవడం కోసం రూ.5లక్షల ఆర్థిక సాయం వంటి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలు చేయబోతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మల్లెల కృష్ణ,మండల అధ్యక్షుడు రమణారెడ్డి, అమరేందర్ రెడ్డి, అనంత్ రెడ్డి, కుమార్ యాదవ్, మహేష్, మిరిదొడ్డి శంకర్, శ్రీశైలం, అఫ్సర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. కీసర మండలంలోని యాద్గార్‌పల్లి ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, వార్డు మెంబర్లు శోభాసుధాకర్, ఈగ మౌనిక నాగేష్ ముదిరాజ్, రజిత బాలకృష్ణ ముదిరాజ్, కుతాడి బాబు, గ్రామ యువకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ గెలుపునకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బొడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్, కీసర మండల అధ్యక్షులు కృష్ణ, అంజి రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణ్‌శర్మ, అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ మహేష్, రాంపల్లి దాయరా ఉపసర్పంచ్ రాము, గోధుమకుంట ఎంపీటీసీ మంచాల జ్యోతి ప్రవీణ్, యాదగిరి పల్లి గ్రామ అధ్యక్షులు హరి బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యుడు సత్యనారాయణ



నవతెలంగాణ-శామీర్‌పేట

బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ సమక్షంలో శామీర్‌పేట్ ఆరో వార్డు సభ్యులు డి.సత్యనారాయణ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కిశోర్ యాదవ్, ఎంపీటీసీ డప్పు సాయిబాబా, సీనియర్ నాయకుడు మేకల మహేందర్ యాదవ్, అశోక్, కంఠం కృష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


వజ్రేష్ యాదవ్‌కు ఆటో యూనియన్ మద్దతు



నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు శుక్రవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల గ్రామ ఆటో యూనియన్ సభ్యులు స్వచ్ఛందం గా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రతినిధులు మాట్లాడు తూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. అధికారం మార్పు కోసం బేషరతుగా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్‌గౌడ్, బొమ్మరాసి పేట ఎంపీటీసీ ఎంపీటీసీ ఇందిరా, సీనియర్ నాయకుడు వెంకటేష్, ఆటో యూనియన్ ప్రతినిధులు రాము, పరశురాము , శంకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పని చేస్తాం



- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

నవతెలంగాణ-కీసర

కేసీఆర్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బీజేపీ పనిచేస్తున్నదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పొడవు తక్కువ కావచ్చు, కానీ తనలో అగ్ని, ఆవేశం ఎక్కువగా ఉందని, ఎమ్మెల్యేగా గెలిచాక ప్రజా సేవలోనే నిమగ్నుడై ఉంటాడన్నారు. కేసీఆర్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. వాజపేయి నుంచి మోడీ వరకు బీజేపీ నేతలపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. ప్రతి కుటుబానికి ఉద్యోగం ఇస్తానని చెప్పిన కేసీఆర్ పేపర్ లీకేజీలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తామని ఏ ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. దళితబంధు ఎవరికీ ఇవ్వలేదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వుకు గుర్తుకు ఓటు వేసి బీజేపీ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి ఓ జోకర్...ఓ బ్రోకర్ అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న నాకు బీజేపీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం చాలా సంతోషమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ రూరల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సురేష్, తిరుమల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

ప్రదీప్‌కు పవర్ లిఫ్టింగ్ ఓపెన్ వరల్డ్ కప్ ఛాంపియన్‌షిప్



- ప్రత్యేకంగా అభినందించిన రాచకొండ సీపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

కిర్గిజిస్తాన్ దేశంలోని బిస్కెక్ నగరంలో నవంబర్ 17, 19 తేదీల్లో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఓపెన్ వరల్డ్ కప్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాచకొండ కమిషనరేట్‌లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న పి. ప్రదీప్ కుమార్‌కు దక్కింది. భారత దేశం తరపున పాల్గొని 82.5 కేజీల మాస్టర్స్ కేటగిరీలో మొత్తం 422.5 కేజీల బరువు లిఫ్ట్ చేసి బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా పి. ప్రదీప్ కుమార్‌ను రాచకొండ కమిషనర్ డీ.ఎస్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్‌తోనే ప్రజల జీవితాల్లో ఆనందం



- కాంగ్రెస్ శామీర్‌పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్‌తోనే ప్రజల జీవితాల్లో సంతోషం, ఆనందం వెల్లివిరిస్తుందని పొన్నాల గ్రామ ఉపసర్పంచ్ శామీర్‌పేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటిటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటేసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్ జంపింగ్ వద్దూ..



- యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కల్పించిన ఏసీపీ జీ. శంకర్‌రాజు
- పలు ఘటనల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు
- లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5వేల జరిమానా మూడు నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

అతివేగం, సిగ్నల్ జంపింగ్‌తో వాహనదారులు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకర్ రాజు తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని 'యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్'లో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతి వేగం వద్దని, ప్రాణాలు ముద్దని వివరించారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తారో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 2022లో 2,516 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 323 మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారన్నారు. 2,252 మంది గాయపడ్డారన్నారు. అధిక సంఖ్యలో వాహనదారులు సిగ్నల్ జంపింగ్ చేస్తున్నారని, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. నో పార్కింగ్ స్థాలాల్లో వాహనాలు నిలుపుతుండడం ప్రమాద కరమన్నారు. కొన్ని సందర్భాలల్లో అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, బాధిత కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకుంటున్నాయన్నారు. వాహనాలు అతి వేగంతో నడపటం, మద్యం సేవించి నడపటం ఎప్పుడూ ప్రమాదకరమేనన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపొద్దన్నారు. నడిపిన వారికి రూ.5000 జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్షపడే అవకాశముందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని కోరారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే చట్టరిత్యా నేరమని హెచ్చరించారు. బాగా చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మృదుల లక్కరాజు, అకాడమిక్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు హెచ్‌బీ కాలనీ డివిజన్ వెంకటేశ్వర్ కాలనీలో కాలనీ ఇన్‌చార్జి బోదాస్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరునగరి నవీన్ కుమార్, కాలనీ అధ్యక్షులు శ్రీపతి, కొమరన్న, వసంతరావు, మల్లేష్‌యాదవ్, కృష్ణ, రాజేష్, మల్లేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్‌మెంట్ సభ్యులు మద్దతు



ఎన్నికల ప్రచారంలో భాగంగా బండారి లక్ష్మారెడ్డికి గెలుపు కోసం మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాప్రా పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలమెంట్స్ అపార్ట్‌మెంట్ సభ్యులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ సభ్యులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టి, ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి సామాన్యుడికి సంక్షేమ పథకాలు చేరేలా పరిపాలన చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఎనలేని ప్రజాదరణ కూడగట్టుకున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేస్తామని తెలిపారు. ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మల్లేష్, శ్రీధర్ రెడ్డి, రాజు, గోపాల్ రెడ్డి, రంగారెడ్డి, నవీన్ రెడ్డి, ప్రభ కుమార్, ధన్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మల్లాపూర్ డివిజన్ వాసులు



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీ వాసులు రవీందర్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారిని ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దళిత కళ్యాణ వేదిక కార్యాలయాన్ని ప్రారంభించిన లక్ష్మారెడ్డి

మీర్పేట్ హెచ్‌బీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన దళిత కళ్యాణ వేదిక కార్యలయాన్ని ప్రారంభించిన లక్ష్మారెడ్డి, దళితకళ్యాణ వేదిక చైర్మెన్ రేణుకుంట్ల ఎల్లయ్య, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దళితకళ్యాణ వేదిక చైర్మెన్ రేణుకుంట్ల ఎల్లయ్య మాట్లాడుతూ..అంటరానితనం నిర్మూలన, వరకట్న వేదింపులను అరికట్టేందుకు దళిత కళ్యాణ వేదిక ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 5500 కులాంతర, మతాంతర ఆదర్శ వివాహాలు జరిపించినట్టు తెలిపారు. దళితులను కుంతర వివాహం చేసుకున్నవారికి డాక్టర్ బీఆర్ అబేద్కర్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సహకారంతో రూ. 2.50లక్షలు అందిస్తామని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకంలో భాగంగా రూ.లక్షా115 ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఆదర్శ వివాహలతో పాటు పేదలను అదుకుంటున్న సంస్థ చైర్మెన్ ఎల్లయ్యను లక్ష్మారెడ్డి అభినందించారు. సంస్థకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వన్నాల దేవేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు నర్సయ్య, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, గుండారపు సునీల్ కుమార్, అనిల్ ఉన్నారు.

ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 415వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రధాన కూడలిలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఆరాధనలో పాల్గొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జునచారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, చైర్మెన్ ఆర్. లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి సమన్ని మురళీచారి, కోశాధికారి శ్యాంసుందర్, సలహాదారు ఎస్. సత్యనారాయణ, వెంకటాద్రి, యు. మల్లికార్జునచారి, బాలయ్య చారి, విష్ణు చారి, పాండు చారి, జ్ఞానేశ్వరావు సంఘ సభ్యులు, యాదిరెడ్డి, నవీన్‌గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డికి యాదవ సంఘం మద్దతు

ఉప్పల్ నియోజకవర్గంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఐడీఏ నాచారంలోని స్వాగత్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవియాదవ్, శాంతి సాయి జెన్‌శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పని చేస్తానన్నారు. యాదవ సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. బొంతుశ్రీదేవి మాట్లాడుతూ.. లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ఎంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని, గొల్ల కురుమలకు చేయూత నిస్తు గొర్రెల పంపిణీ చేయటం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం బండారికి మద్దతుగా యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్, బాబు యాదవ్, అల్లాడి కృష్ణ యాదవ్, బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్ తదితరులున్నారు.



గౌరవనీయులైనా సీనియర్ సివిల్ జడ్జి, చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా

O.S. NO.108 OF 2008

మధ్యన

శ్రీమతి అంజూరబాయి @ శాంత బాయి .....వాది

మరియు

శ్రీకె. పెంటోజిరావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

శ్రీయుత

అంతుల్లాహ్ ఉమైరాహ్ భర్త late ఫజ్లుల్ హక్ జామీల్, వయస్సు : 61 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము H.No.10-5-23/5, అహ్మెద్‌నగర్, గార్డెన్ టవర్స్, హైదరాబాద్ (ప్రతి వాది నెంబర్ -7)

నూర్‌బాను భర్త : అహ్మెద్ బిన్ అబ్దుల్ల, వయస్సు : 50 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము H.No.9-3-58/30, అహ్మెద్ కాలనీ, మొటి దర్వాజా, గోల్కొండ, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -11)

ఖాజాహమీద్ హుస్సైన్, తండ్రి ఖాజావహీద్ హుస్సైన్, వయస్సు : 46 సం॥లు, వృత్తి: డాక్టర్ నివాసము, H.No.2-3-190, నల్లకుంట, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -12)

కాంచాల చంద్రకళ, భర్త : కె. పెంటోజీ, వయస్సు : 46 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసము కాంక మామిడి గ్రామము, మొయినాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా (ప్రతి వాది నెంబర్-13)

రవికుమార్ జైన్, తండ్రి : late పురంమల్ జైన్, వయస్సు : 47 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము H.No. 14-6-286, చూడిబజార్, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ :15)

మహమ్మద్ అబ్దుల్ వజీద్, తండ్రి : మహమ్మద్ అబ్దుల్ సలాహ్, వయస్సు: 55 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము : H.No. 14-6-286, చూడిబజార్, హైదరాబాద్ (ప్రతివాది నెంబర్ -17)

గఫార్ తండ్రి : మహమ్మద్ సుల్తాన్, వయస్సు : 41 సం॥లు, వృత్తి:వ్యాపారం, నివాసము : H.No. 13-6-134/61, మెఘల్‌నగర్, రింగ్ రోడ్, గోల్కొండ, హైదరాబాద్ (ప్రతి వాది నెంబర్ -18)

మహమ్మద్ మెయిన్‌ఖాన్, తండ్రి : మహమ్మద్ ఇక్బాల్‌ఖాన్, వయస్సు : 42 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము : H.No.16-9-582/E, ఓల్డ్ మలక్‌పేట్, మాస్ జీద్ కాంప్లెక్స్, అంబర్‌పేట్, హైదరాబాద్. (ప్రతివాది నెంబర్ -22)

పైన తెలిపినవాదులు గౌరవ నీయమైన సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులపైన Suit For Partition and Separate Possession దావా (O.S.No.108 OF 2008) సర్వే నెంబర్420/అ1, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, సర్వే నెంబర్ 420/అ2, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, సర్వే నెంబర్ 420/ఇ, విస్తీర్ణం ఏకరములు 1-22 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఏకరములు 4-26 గుంటలు, అప్పరెడ్డిగూడ గ్రామము, మెయినాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా గల భూమిపై దావా వేసియున్నారు. పై దావాలో ప్రతివాది నెంబర్ : 7,11,12,13,15,17,18,22 మిమ్మన్ని చేర్చినరు. గౌరవనీయకోర్టు ఆర్డర్ ప్రకారం తమరి హాజరుకై O.S.NO.108 OF 2008 దావాను 28-11-2023 నాటికి మార్చి యున్నరు. కావున తమరు 28-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టు యందు స్వయముగా లేదా న్యాయ వాది ద్వారా హాజరుకాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//

శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
H.No.4-2-879/10/11
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్,
వికారాబాద్ జిల్లా,
ఫోన్ : 9440356499

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE AT: L.B. NAGAR, RANGA REDDY DISTRICT

I.A. No. 866 of 2022
In
O.S.No.1552 of 2022

Between:
Katna @ Alli Sumithra Devi & another ... Plaintiffs
AND
Alli Mallaiah & Others ...Defendants

NOTICE/SUMMONS

D7. K. Prakash Reddy S/o K. Shiva Reddy Aged about 55 years, Occupation: Pvt.Employee R/o LIG-704, KPHB Colony, Hyd.
D8. Mr. Johngir Mohd S/o Mohd Aziz Aged about 48 years, Occupation: Business R/o H.No.6-3-1240/66, MS Maqt, Hyderabad.

Please take notice/Summons that the above named plaintiffs have filed the above suit for partition and separate possession. As per the direction of the Hon'ble court the plaintiffs are publishing the notice in I.A. No. 866 of 2022 in O.S. No.1552 of 2022 and it is posted on 21-12-2023 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through an advocate before Hon'ble IX Additional District Judge Cum Additional Metropolitan Sessions Judge's Court at LB Nagar at 10.30am failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. VENKATESHWAR RAO,
Advocate
Mobile: 9703981344
(COUNSEL FOR THE PLAINTIFFS)

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE & VII ADDL. METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT - AT : HAYATHNAGR

O.S. NO. 889 OF 2023

BETWEEN: Korivipati Rathnamala W/o. Late. Babaiah & Another ....Plaintiffs
AND
Narne Vamsee Chowdary SA).
Narne Sitaramaiah & Another ..... Defendants

The general public is hereby informed that, the Plaintiffs, have filed the suit for declaration and to declare them as legal heirs of his deceased Late. Babaiah, SR). Late. Korivipati Ramaiah, who died on 19.01.2018, leaving behind his wife and child, as his absolute legal heir for the below mentioned scheduled property. The above legal heir suit is posted on 22.12.2023. If any persons are having any objections, they may appear before the Hon'ble Court (or) else the Hon'ble Court may pass the orders as per the Law.

SUIT SCHEDULED PROPERTY

All that Plot bearing No. 157, in Sy. No. 33 (Part), admeasuring 267 Sq. Yards (or) 223.2 Sq. Meters, situated at Sharadanagar Housing Colony, Sahebnagar Kalan Village, Hayathangar Revenue Mandal, previously Sahebnagar Gram Panchayat, Hyderabad East Taluk, Ranga Reddy District, and are bounded by
North : Road No. 1 of 30' Wide in the approved layout, **South :** Plot No. 156 - belongs to Smt. B. Lalita Prasad **East :** Plot No. 155 - belongs to Sri. Renuka Chary, **West :** Plot No. 159 - belongs to Vendors

//By order of the Court//
M/s. Chakravarthy Talluri
Advocate
4-7-370, Hayathnagar, Ranga Reddy - 501 505, Telangana
Counsel for the Plaintiffs
Mobile: 99890 66858, 9491055858

PUBLIC NOTICE

General Public are here by informed that my client, **P.Rajkumar S/o P. Mandalu,** aged about 54 years, Occ: Public Prosecutor, R/o H.No.12-2823/A/43, Santhosh nagar Colony, Mehidipatnam, Hyderabad, has entered into **Gift Deed wide document no.744 of 2018,** bearing Plot No. 422, admeasuring 300 Sq. yards or its equivalent to 250.84 Sq.mts, in Sy No.96/2 and 96/3 situated At: Suncity, Bandlaguda Jagir village, Gandipet Mandal, Rangareddy District, and bounded by: **North** :Plot No.443, **South:** Plot No.441, **East:** 447, **West:** 30 Wide Road. (Hereinafter called the schedule property), He lost his registered gift deed document **vide Doc. No. 744 of 2018,**

Any person/s having any right, claim or interest over the said property, may approach the under signed, along with their material documents in respect of the above said property, for proof of their claim, with in **(7) days** from the date of this publication. After the expiry of the said period, any claim made therewith would not be binding on my client.

G. BANDAIAH
ADVOCATE
High Court of T.S
#19-5-479/36/B, S.P. Nagar N.M. Guda, Kishan Bagh, Bahadurpura, Hyderabad. Cell No.9949209434

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR

I.A.No.3283 OF 2021
IN
O.S.NO. 755 OF 2021

Between:
Smt Nishi Mehra @ Rikhy. W/o. Rajesh Rikhy. Aged about; 49 years, Occ; Pvt Employee, R/o. H.No.3-4-770/136, The Legend Apartment, Flat No.305, 3rd floor, Opp;C.C Sheruff hospital, Barkat pura, Hyderabad, T.S.
.....Petititoner/Plaintiff
AND
1.Sappidi Ranga Reddy & others.
.....Respondents/Defendants

To,
1.Sappidi Ranga Reddy, S/oLate S.Malla Reddy, Aged about; 59 years, Occ; Agriculture,
2.Sappidi Krishna Reddy S/o.Late S.Malla Reddy, Aged about; 56 years, Occ; Agricaltare,
3.Sappidi Bal Reddy, S/o.Late S.Malla Reddy, Aged about: 63 years, Occ, Agriculture
All the Defendants No.1 to 3 are Residence of Gandicheruvu Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District,T.S.
...Respondents/Defendants

NOTICE

Please take notice that in the above said Suit has filed in IA No. 3283 of 2021 in OS No.755 of 2021 on the file of the Hon'ble Addl. Junior Civil Judge Cum VII Addl. Metropolitan Magistrate, Ranga Reddy District at Hayathnagar. The Petitioner/plaintiff has filed Injunction Application and that the said above IA is posted on **01.12.2023** and you are the respondent No.1 to 3 in main IA and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the respondent No.1 to 3 may require to appear before the Hon'ble Court on **01-12-2023 at 10.30 A.M** either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

/BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyderabad.

ప్రకటన

మహారాజ శ్రీ గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు లో

I.A. No. 513/2020
IN
O.S. No. 261/2015

Between:-
Kummari Samba Siva Rao & another ....Petitioners
And
Kummari Sankara Rao & others .... Respondents

To
R4. Kummari Purna Chandra Rao .S/o veera swamy.Hindu .aged about 63 years.private employer .R/o Bhavana Colony, Boyina pally,1st ward, CircleNo. VIII, Hyd.ranga reddy district. Telangana st

పైనెంబర్ల IAలో **4వ** రెస్పటండెంట్ అయినా మీకు నోటీసులు అమలు నిమిత్తం పై కోర్టు వారు ది **12-12-2023** తేదీకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం **10:30** కు శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను లేనియెడల మీ పరోక్షమందు మీకు వ్యతిరేకముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమై నది

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేదీ **12-12-2023.**

K.V.రామకృష్ణ రెడ్డి..
అడ్వకేట్ గుడివాడ.
CellNo. 9490881180

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT CUM III ADDITIONAL DISTRICT JUDGE CUM CHAIRMAN MOTOR VEHICLE ACCIDENTS CLAIMS TRIBUNAL AT ADILABAD

M.V.O.P. NO. 242 Of 2022

Between:
Bhure@Bure @ Bhoore Anitha and others
..Petitioners / Petitioners
And
Subam Singh and others
....Respondents /Respondents

To:

Subam Singh S/o. Birender Pratap Singh, age. Major, Occ. Driver of the Car bearing No. TS-07-GM-3958, R/o. H.No.363/P, Asbestos Colony Jagathgirigutta, Balanagar, Medchal. 500037.
Respondent No. 1

Take notice that the Petitioners have filed the above case for the compensation amount against you and others and take notice that the above case stands posted on 21.12.2023 for your appearance. Hence you are hereby directed to appear in person or through an Advocate on the above said date at 10.30 A.M., in the Hon'ble Court, failing which the matter will be heard in your absence

// By order of the Court //

Adilabad
Dated: 22.11.2023

(C.MRUTHYUNJAYA)
B.Com., LL.B.,
Counsel for the Petitioners,
Brahmanwada, Adilabad.
Cell No. 9848375236

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR

O.S.NO. 755 OF 2021

Between:
Smt Nishi Mehra @ Rikhy. W/o. Rajesh Rikhy. Aged about; 49 years, Occ; Pvt Employee, R/o. H.No.3-4-770/136, The Legend Apartment, Flat No.305, 3rd floor, Opp;C.C Sheruff hospital, Barkat pura, Hyderabad, T.S.
.....Plaintiff
AND
1.Sappidi Ranga Reddy & others.
.....Defendants

To,
1.Sappidi Ranga Reddy, S/oLate S.Malla Reddy, Aged about; 59 years, Occ; Agriculture,
2.Sappidi Krishna Reddy S/o.Late S.Malla Reddy, Aged about; 56 years, Occ; Agriculture,
3.Sappidi Bal Reddy, S/o.Late S.Malla Reddy, Aged about: 63 years, Occ, Agriculture
All the Defendants No.1 to 3 are Residence of Gandicheruvu Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District,T.S.
...Defendants

NOTICE

Please take notice that in the above said Suit has filed in OS No. 755 of 2021 on the file of the Hon'ble Addl Junior Civil Judge Cum VII Addl Metropolitan Magistrate, Ranga Reddy District at Hayath nagar. The plaintiff has fited suit for Perpetual Injunction and that the said above suit is posted on **01.12.2023** and you are the defendant No.1 to 3 in main suit and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the defendant No.1 to 3 may require to appear before the Hon'ble Court on **01.12.2023 at 10.30 A.M** either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court

//BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyderabad.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD

O.S.No. 5453 OF 2022

Between :
1.M.Bhargavi,
.....Plaintiff
And
1.Vaka Prasanna Kumar,S/o.Late Vaka Lalith Mohan,
2.V.Shailaja Rao,W/o.Late Vaka Lalitha Mohan Rao
.....Defendants

PUBLIC NOTICE

The General Public is hereby informed that the above petitioner has filed Suit for Perpetual Injunction against the Defendants in respect of the suit schedule of property, which is pending before the **HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:HYDERABAD,** which stands posted on **15-12-2023.** If any person, persons, Institutions have any objection, they are called upon to appear personally or with their Advocates or with any representatives etc before the **HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT:HYDERABAD,** on **15-12-2023.** If any one fails to appear then the Hon'ble Court shall proceed with the above case and thereafter no objections shall be entertained.

SCHEDULE OF A PROPERTY

All that piece and parcel of Flat No.102, comprising 2020 Sq.ft plinth area Padmaja Mansion 2, Near Ratnadeep Super market, Srinagarcolony,Kairathabad and bounded as under:
North : 20' ft Road,
South : Remaining part of plot no 18 owned by Dr.N.Ganeshwar
East : Padmaja Mansion in Plot no 19, **West :** 40' Wide Road

By order -/-
HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
THAKUR G.KARAN SINGH
ADVOCATE,
9392423768

FORMATC-3

OFFWEROFRETURMNGOFRCER

Name of Constituency : **44-Malkajgiri Assembly Constituency.**
Name of State : **Telangana**
Name of Election : **General Assembly Elections-2023**

It is informed that as per the Judgment dated: 20th September, 2018 of Hon' ble Supreme Court. W.P. (Civil) No.536 of 20211 (Public Interest Foundation & others Vs. Union of India Another and the directions in the commission' s letter No. 3/ER/2018/SDR dated. 10-10-2018, all candidates with criminal cases - either pending cases or case of conviction in the past, are required to publish declaration regarding such criminal cases in news paper and T.V. Challens on three occasion durng the period from theday following the last date for withdrawal of candidature and two days before the date of poll. Publishing declaration in T.V.Challens should be completed before the period of 48 hours ending the hour fixed or conclusion of poll.


Since you,**Sri.SAUDAGAR BHIKAMPRAVEEN**(mention the name of the candidate) a candidate nominated f or the above mentioned election, have declared information about thrninal case in items 5/6 of Fawn 26, you are required. to publish information in newspapers having wide circulation in the constituency area and on T.V. channels on at least three occasions each as mention. above. The Format for publishing the information is enclosed. herewith. It is also informed that copies of the newspapers Publishing the Information about criminal cases should be submitted to the District Election Officer along with the account of election expenese sunder section 78 of Representation of the People Act, 1951.
Dated:24-11-2023

Signature of Candidate.
Sri.SAUDAGAR BHIKAMPRAVEEN

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శాంతి ర్యాలీ



నవతెలంగాణ - ధూల్ పేట్

అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం యూనిట్ 1టి ఏఆర్టివై బిటివై హైదరాబాద్ గ్రూప్ నేషనల్ కెడెట్ కార్ప్స్ (ఎన్సిసి) ఆధ్వర్యంలో శాంతిర్యాలీని చేపట్టారు. ఇందులో భాగంగా భాగ్యనగరంలోని ప్రజలంతా కుల, మత భేదాలు లేకుండా మతసామరస్యాన్ని, ఐకమత్యంతో, శాంతి సమాధానాలతో నెలకొల్పే దిశగా కృషి చేయాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి మాటలు వినకుండా శాంతిస్థాపనకు తోడ్పడాలని సందేశాన్ని ఇచ్చారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లో అభివృద్ధిని చూసి, తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లింగోజిగూడ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఓల్డ్ విలేజ్, మసీదు గల్లీ నందు శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గం మొత్తం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నానని అన్నారు. తాను చేసిన అభివృద్ధి చూసి, మరల గెలిపిస్తే చేయబోయే కార్యక్రమాలను వివరాలతో సహా తెలియజేశారు. ఎప్పుడు నియోజవర్గం చూడని, ఎటువంటి ప్రజాహిత పనులు చేయని వారికి ఓటు వేయగూడదని విజ్ఞప్తి చేశారు. అన్ని కాలనీలకు మౌలిక వసతులు కల్పించి..కాలనీవాసుల సుఖమయ జీవితాలకు కావాల్సిన హంగులతో అభివృద్ధి చేశానని వివరించారు. నియోజకవర్గ హద్దులు కూడా తెలియని పార్టీ అభ్యర్థులు.. రాజకీయ పునరావాసం కోసం కాలనీల చుట్టూ చక్కర్లు కొడుతూ, ఓటర్లను వారి గెలుపు కోసం ప్రాధేయపడడం నిజంగా హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని విధాలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను నియోజకవర్గ ప్రజలే గెలిపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముద్రబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి సహకారంతోనే డివిజన్‌లో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ హనుమాన్ ఆలయ డైరెక్టర్ సిహెచ్ యాదిరెడ్డి, సీనియర్ నాయకులు వింజమూరి రాఘవచారి శుక్రవారం కర్మన్ఘాట్, చంపాపేట్ డివిజన్ పరిధిలో వేరువేరుగా ప్రచారం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్, కర్మన్ఘాట్ శ్రీరామ్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, యాదగిరి నగర్, చిలకల బస్తి, గణేష్ నగర్ ప్రెస్ కాలనీ పార్క్, దుర్గా భవాని నగర్ కాలనీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కట్ట వెంకటేష్, ఎండి సర్ఫుద్దీన్, సజ్యి బేగం, కవిత, లలిత భాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లీం మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి..



నవతెలంగాణ - నాగోల్

కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లీం మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని ఆ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లీం, మైనార్టీల పిల్లల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీ ఆశ్రమ విద్యాలయాలను ఏర్పాటు చేసి, ఉనత విద్యను ఈ కార్యక్రమంలో వాక్ బోర్డు చైర్మన్ మాసి ఉల్లాహ్, సయ్యద్ నవీద్, ఖైసర్, అలీం, కలీం, మూతబీర్ ఖాన్, సయ్యద్ రిజ్వాన్, పాషా, అమీర్, సయ్యద్, మజీద్, అతిక్, రఫీక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ లోని పలు కాలనీలో శుక్రవారం ఇంటింటీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం మల్లేష్, శివశంకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ ఫిరాయింపుదారులను ఓడించాలి : రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- వనస్థలిపురం

ఈ ఎన్నికల్లో పార్టీ ఫిరాయింపు దారులను ఓడించాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌కు మద్దతుగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద గురువారం రాత్రి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన 12 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు కూడా తాకనివద్దని అన్నారు. ఎల్బీనగర్లో నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలను సుధీర్ రెడ్డి నట్టేట ముంచాడని విమర్శించాడు. మధుయాష్కీ నాకు సోదరుడితో సమానం, ఆయన్ను ఎల్బీనగర్ లో 30వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. మూసీని ప్రక్షాళన చేసే బాధ్యత కాంగ్రెస్‌దే అన్నారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. దొరల పాలన పోవాలంటే.. ప్రజలంతా కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రామిరెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఇంటింటి ప్రచారం..



నవతెలంగాణ - నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోలు డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంజులారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కృపాకర్రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్లోని సాయి నగర్, లలిత నగర్, జైపూర్ కాలనీ, నాగోల్ అభ్యుదయ నగర్ కాలనీ, అరుణోదయ కాలనీలతో పాటు తదితర కాలనీలో గడప గడపకూ తిరుగుతూ ఆరు గ్యారెంటీలను ప్రజలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌ను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తుందన్నారు. ఈ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి, అవినీతితో కూరుకుపోయిన కల్వకుంట్ల పాలనకు స్వస్తి పలకాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్‌కు ప్రజాబలం ఉంది..



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ధనబలం ఉంటే..కాంగ్రెస్‌కు ప్రజాబలం మెండుగా ఉందని ఆ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ పార్క్, లక్ష్మి గణేష్ నగర్ పార్క్, ప్రెస్ కాలనీ పార్క్, సాయిరాం నగర్ పార్క్, ప్రెస్ కాలనీ పార్క్, సాయిరాం నగర్ పార్క్‌లలో మార్నింగ్ వాకర్స్‌ను కలిశారు. కాంగ్రెస్ కరపత్రాలను పంచిపెట్టారు. ఈసారి ఎవరెన్నీ కుట్రలు పన్నినా తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో అనసూయ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



చంపాపేట డివిజన్ పరిధిలోని సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు జిట్ట సురేందర్ రెడ్డి, రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని అన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు ఒక్కటే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, సెంట్రింగ్ మేస్త్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com



ఆర్కేపురం కాలనీలోని ప్రత్యంగిరా దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి తదితరులు..

నవతెలంగాణ - చైతన్యపురి

యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్

నివారణపై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రపంచ యాంటీ బయాటిక్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రి మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు ఓపి భవనం ముందు నుండి ఐపీ పాత భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ మాట్లాడుతూ నిష్ణాతులైన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ వాడొద్దని ప్రజలను కోరారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ ఫ్యాకల్టీ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్‌ను నివారించడానికి యాంటీబయాటిక్స్ యొక్క సరైన వినియోగాన్ని పునరుద్ఘాటించారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి ఆర్ఎంఓలు, మైక్రోబయాలజీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బండ వర్గాలకు బీజేపీతోనే సమన్యాయం



- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ - ఎల్బీనగర్ / హయత్‌నగర్

సబ్బండ వర్గాలకు సమ న్యాయం బీజేపీతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా హయత్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్య మాలకు అండగా నిలిచిన సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు.

రంగారెడ్డికి విశ్వకర్మలు, పద్మశాలీల మద్దతు..

తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం, రంగారెడ్డి జిల్లా పద్మశాలీ సంఘాలు సామ రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ ముఖ్య నేతలు, వివిధ సామాజిక వర్గాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డి ఇంట్లోనే 10 డబల్ ఇండ్లు..

- ఆధారాలతో సహా బయటపెట్టిన బీజేపీ నాయకులు

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇంట్లో, తన బంధువుల ఇంట్లో పనిచేసే వారికి మొత్తం 10, మరో 30 డబుల్ బెడ్ రూం ఇండ్లను అతని అనుచరులు అమ్ముకున్నారని చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసుదన్‌రెడ్డి ఆధారాలతో మీడియా ముందు వివరాలు వెల్లడించారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చంద్ర పురి కాలనీలో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.20వేల కోట్లను అక్రమంగా సంపాదించిన ఘనత సుధీర్ రెడ్డి అని అన్నారు. ఎమ్మెల్యేకు వికారాబాద్‌లో ఉన్న 50 ఎకరాల వ్యవసాయ భూమికి రోడ్ కోసం అదే ప్రాంతాల్లో ఉన్న రైతుల పేరిట కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లిస్టులో పెట్టారని, వనస్థలిపురం భవాని నగర్‌లో ఉన్న 200 ఇండ్లలో, నాంచారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఇంకా అతను ఎంఆర్‌డీసీ చైర్మన్‌గా ఉన్నప్పుడు తన అనుచరులకు జీతాలు ఇప్పించి..కమీషన్ తీసుకున్నాడని పేర్కొన్నారు. 2009 పవర్ ప్లాంట్ అనుమతికి రూ.3వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సీఎంఆర్‌ఎఫ్ కింద ఎమ్మెల్యే..అత్తా మామల పేరిట రూ.21లక్షలను స్వాహా చేశారని ఆరోపించారు. అవినీతిని బయటపెట్టినందుకుగాను చంపాపేట గ్రామ మహిళలపై దాడులు చేసి, పుస్తెలను లాక్కున్న ఘనత సుధీర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, రాగాల వెంకటేశ్వర రెడ్డి, పవన్ కుమార్, ప్రేం మహేశ్వర రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, వన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి, చింతల సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





'మానస'ను సందర్శించిన ఆస్ట్రేలియా కాథలిక్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం

నవతెలంగాణ - చైతన్యపురి

ప్రొఫెసర్ డేనియల్ జెప్సిక్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా కాథలిక్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం శుక్రవారం మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థను సందర్శించింది. కాథలిక్ హెల్త్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మానస ప్రత్యేక పాఠశాల, న్యూరో అభివృద్ధి చికిత్సాలయంలో ఉచితంగా పిల్లలకు అందుబాటులో ఉన్న వ్యక్తిగత విద్యా ప్రణాళికతో కూడిన పాఠశాల, ఫిజియోథెరపీ, ప్రసంగ చికిత్స తదితర సదుపాయాలను పరిశీలించారు. ఆస్ట్రేలియాలో దివ్యాంగులకు అందుబాటులో ఉన్న విద్య, చికిత్స విధానాలను అక్కడ ప్రభుత్వం నుంచి అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలను వివరించారు. పిల్లల్లోని వైకల్యాలను వీలైనంత సత్వరంగా గుర్తించి..ఆధునిక పద్ధతుల ద్వారా చికిత్సా సదుపాయాలను అందించాల్సిన ఆవశ్యకతను చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డేనియల్ జెప్సిక్, ఏడుగురు ఆస్ట్రేలియా యూనివర్సిటీ విద్యార్థులు, మానస సంస్థ డైరెక్టర్ మెర్సీ మధురిమా, ప్రిన్సిపాల్ లింగాల లక్ష్మి, కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ప్రతినిధి సోమశేఖర్, మానస కోశాధికారి మదన్ మోహన్ రెడ్డి, మానస సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'రేవంత్ రెడ్డి షో ను విజయవంతం చేయండి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తలపెట్టనున్న రేవంత్ రెడ్డి రోడ్డు షోను విజయవంతం చేయాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ చౌరస్తాలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా సాగర్ రహదారి బొంగుళూర్ చౌరస్తా నుండి తుర్కయంజాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. దీంట్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, బిల్డర్ వెంకట్రావు, తాడిచెట్టు అశోక్ గౌడ్, గుండా ధనరాజ్, కొత్తకుర్మ కుమార్, గుండా నర్సింహ గౌని రాము తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కీ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే కోరారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఇసుక, ల్యాండ్, లిక్కర్ మాఫియాలకు కేంద్రం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డగోలుగా డబ్బులు ఖర్చు పెట్టి, కమీషన్లు తీసుకుంటూ తెలంగాణ ప్రజల ధనాన్ని కేసీఆర్ దోచుకుంటున్నాడని ఆరోపించారు. కేసీఆర్ అన్ని



పథకాలు.. శాంపిల్ పథకాలు మాత్రమే అని, అవి పేదలకు దక్కడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఇవ్వడం మొదలు పెడితే పర్మినెంట్ గా ప్రతి నెల అమలు చేస్తామన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో ఆరు గ్యారెంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబితమ్మను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ - మీర్‌పేట్

మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి సమక్షంలో శుక్రవారం పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరంలో ఎవరూ ఊహించని విధంగా మంత్రి సబిత ఇంద్రారెడ్డి అభివృద్ధి చేశారని కొనియాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నాయని.. దాన్ని గమనించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజారిటీతో సబితమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, కో ఆప్షన్ సభ్యులు రవి నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు సాలయ్య, అశోక్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబిత ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేదలకు ఎంతో లబ్ది చేకూరే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాహేద్, పెంబర్తి శ్రీనివాస్, మంచుకొండ శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబిత ఇంద్రారెడ్డి గెలిపించాలని కోరుతూ సరూర్‌నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, నియోజకవర్గం బీఆర్ ఎస్ సీనియర్ మైనార్టీ ఉద్యమ నాయకుడు మహమ్మద్ సలీం ప్రజలను కోరారు.

'సబితమ్మతోనే మహేశ్వరానికి భరోసా'



నవతెలంగాణ - చైతన్యపురి

సబితమ్మతోనే మహేశ్వరం నియోజక వర్గానికి భరోసా అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎన్టీఆర్ నగర్, భగత్ సింగ్ నగర్ పేజ్ 1, 2 లెనిన్ నగర్ లకు చెందిన సీపీఐ పార్టీ నేతలు, యూత్, ప్రజా సంఘాల నేతలు సరూర్ నగర్ డివిజన్ అశోక ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సీపీఐ ఎన్టీఆర్ నగర్ యూనిట్ కార్యదర్శి ఇస్మాయిల్, భగత్ సింగ్ నగర్ పేజ్ 1 యూనిట్ కార్యదర్శి మహబూబ్, హఫీజ్, పాపయ్య, నూర్ జహా, పాండు, ప్రకాష్, శ్రీను పలువురు ఉన్నారు.



'అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి'

నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకర్గం అభివృద్ధిని చూసి సబితమ్మను ఆశీర్వదించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కెంచ నాగేందర్ గౌడ్ కోరారు. శుక్రవారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అల్మాస్‌గూడలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



• మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం మహేశ్వ రం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సీఎం కేసీఆర్ కుటుంబ, నియంత పాలనకు ఈ ఎన్నికల్లో ప్రజలు చరమ గీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రచారంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రమాదేవి, మాజీ ఎంపీటీసీ జంగయ్య, సతీష్ గౌడ్, ప్రవీణ్, రియాసత్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

నవతెలంగాణ- వనస్థలిపురం

అక్రమంగా మద్యాన్ని తరలి స్తున్న వాహనాన్ని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆటోనగర్ మోహన్ కాంటా వద్ద వనస్థలిపురం సీఐ నేతృత్వంలో ఎస్ఐ మాధవరెడ్డి వాహనాల తనిఖీలు చేపట్టారు. హయత్ నగర్ బొమ్మల గుడి రాజరాజేశ్వరి కాలనీకి చెందిన సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి టీఎస్ 07 జీ వై 5157 వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ క్రమంలో సిగ్నేచర్ ఫుల్ బాటిల్స్ 22, బ్లాక్ అండ్ వైట్ ఫుల్ బాటిల్స్ 10 మొత్తం 32 బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం విలువ 26 వేల 400 రూపాయలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.



కేసీఆర్ హామీలు నీటి మీద రాతలే

• అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ హామీలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయని మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట కార్పొరేషన్‌లో ఉద్యోగ నగర్ కామన్ నుంచి బడంగ్ పేట కాలనీలు, గాంధీనగర్, శ్రీనిలయం వరకు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధి కోసం తుమ్మలూరు హరితోత్సవం సభ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.50 కోట్ల ప్రత్యేక నిధులు అన్ని డివిజన్ల ప్రజలకు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనితాప్రభాకర్, రమాదేవి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి గడప గడపకూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడలేని విధంగా ఇంటి పన్నులు, నల్లా బిల్లులు పెంచి, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. 3 రోజులకు ఒకసారి కూడా మంచి నీళ్లు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అందెల శ్రీరాములు యాదవ్ పెద్ద కుమార్తె అందెల సోనీ, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు మమత, కార్పొరేటర్ సునీత, సిర్ల హిల్స్, ప్రగతి హిల్స్ కాలనీ అధ్యక్షులు రుద్ర వెంకటేష్, మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డ రమేష్ పాల్గొన్నారు.



పోలీసులతో కలిసి

కుట్రలు చేస్తున్న ఎంఐఎం

• మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే పోలీసులతో కలిసి గెలవాలనే కుట్ర చేస్తుందని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం ఓల్డ్ మలక్ పేట్ డివిజన్‌లోని శంకర్ నగర్, రానిబాగ్, రేస్ కోర్స్ రోడ్డు, దోబీగల్లీ, పక్కీర్ గల్లీ, విజయ నగర్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో కొత్త రోడ్డు కూడా వేయలేని పరిస్థితులలో ఎంఐఎం ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. ఎం ఐఎం పార్టీకి పేదల ఓట్లు కావాలి కానీ.. వాళ్ళ సమస్యలను పరిష్కరించేందుకు ముందుకురారు అని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఎంఐఎం ఎమ్మెల్యే తట్టుకోలేక తమ ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు.

ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి..

అక్బర్‌బాగ్‌లోని మజీద్‌లో ప్రార్థనలు ముగించుకొని బయటకు వచ్చి రోడ్డుపై ఉన్నామని షేక్ అక్బర్ అన్నారు. ప్రార్థనల నుంచి బయటకు వస్తున్న వారిని పలకరిస్తున్న క్రమంలో చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ రెడ్డి తన బృందంతో వచ్చి..తమ పై దురుసుగా మాట్లాడారని ఆరోపించారు. మజీద్‌లో ఇమామ్ ఎంఐఎం ప్రచారం చేయగా, రోడ్డు పై మేము ఉన్న చోట ఎంఐఎం ప్రచారం జరుపుతుందని, వాళ్లను నిలువరించాల్సిన పోలీసులు.. ఎంఐఎం వాళ్లను ప్రోత్సహిస్తూ, మాపై దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. అంతేకాదు అక్కడి నుంచి వెళ్లి పోవాలంటూ హుకుం జారీ చేస్తూ, మాపై దాడికి యత్నించారని ఆరోపించారు. ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీ, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మలక్ పేట్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ షకీల్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీను, జాఫర్, రాధిక పాల్గొన్నారు.



ఈ నెల 25 న పిల్లల క్విజ్ పోటీలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్‌లోని హెలెన్ కిల్లర్స్, వికలాంగుల కళాశాల సేఫ్ ఇన్ యాక్షన్ బెంగళూరు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25 న పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు హెలెన్ కిల్లర్స్ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ ఉమ్మర్ ఖాన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగ విద్యార్థులకు క్విజ్ ఎబిల్ట్ నాలెడ్జ్ ఫర్ ఆల్ అనే కాన్సెప్ట్‌తో ఒక క్విజ్ ప్రోగ్రాం లకడికపూల్‌లోని ప్రసాద్ కె ఎల్‌ఎం అడోటీరియం నందు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 300 దివ్యాంగుల విద్యార్థులచే (అందులు, చెవిటి, మూగ, బుద్ధి మంద్య తగదితర పిల్లలకు) ఈ క్విజ్ ప్రత్యేక పద్ధతిలో కొనసాగుతోందన్నారు. పిల్లల క్విజ్ పోటీలు ప్రపంచ వికలాంగుల దినోత్సవం 2023 ను పురస్కరించుకుని, పలు రాష్ట్రాలలో 23 ,24 గాను తొమ్మిదవ ఎడిషన్ మహారాష్ట్ర,తమిళనాడు, యూపీ, కేరళ, ఆంధ్రప్రదేశ్ లో ముగించుకుని, శనివారం ఈ నెల 25వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి పెద్ద ఎత్తులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్‌టిఐ మిన్డ్ ట్రీ వారి ఆర్థిక సాయం చేయడంతో దేశమంతా వికలాంగులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి



● మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి ఓటరు స్లిప్‌లను పంచడానికి సర్కిల్ 25 జీహెచ్‌ఎంసీ కుత్బుల్లాపూర్ డీసీ నాగమణి ఆధ్వర్యంలో ఎఈఆర్ఓ ఉదయ్ నియమించిన బీఎల్‌ఓలు, బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయారని, బీఆర్ఎస్ కండువాలు వేసుకుని ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెట్టి మరీ కారు గుర్తు, ఓటెయ్యమని చెబుతూ స్లిప్‌లను పంచుతున్నారని కె.యం.ప్రతాప్ అన్నారు. బీఎల్‌ఓలు ఓటరు స్లిప్‌లను కేవలం బీఆర్ఎస్ పార్టీ వారికే అందించడం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వారికి, ఇతర పార్టీల వారికి ఓటరు స్లిప్‌లను పంచడం లేదు. నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అధికారులు అధికార పార్టీకి ఓటు వేయమని ప్రచారం చేస్తున్నారు. అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు. ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ పార్టీ వారు దొడ్డిదారిన స్లిప్‌లు పంచుతూ అధికార దుర్వినియోగం చేస్తున్నారాని కె.యం.ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న అధికారులు రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా పనిచేయాలి. కావున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ విషయమై రిటర్నింగ్ ఆఫీసర్ పులి సైదులుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి ఫొటోలు, వారి పేర్లు కూడా పంపించడం జరిగిందన్నారు. కావున బీఆర్ఎస్ కండువాలు వేసుకుని ఓటరు స్లిప్‌లను పంచుతున్న బీఎల్‌ఓలను, వారికి సహకరిస్తున్న ఎఈఆర్ఓ తదితర అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వారి స్థానంలో కొత్త వారిని నియమించి ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి అన్నారు. వాటిని వెంటనే రద్దుచేసి మళ్లీ నిష్పక్షపాతంగా ఓటింగ్ నిర్వహించాలని ఆర్ఓని కోరుతున్నామని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్ అన్నారు.

ఆశీర్వదించండి.. సేవకుడిలా పని చేస్తా



● కూన శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జరగబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకుడిలా పని చేస్తానని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్, ముగ్దుమ్ నగర్, పొలాలబస్తీ, రింగ్ బస్తీ, శ్రీనివాస్ నగర్, భగత్ సింగ్ మార్గ్, సీసల బస్తీ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన కబ్జా స్థలాలను స్వాధీన పరుచుకొని ఆ స్థలాలను పేదలకు పంచుతానని అన్నారు. కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తనను గెలిపిస్తే వాళ్ళ సంగతి తేలుస్తానని హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడికే పట్టం కట్టాలని కోరారు. ఈ నియోజకవర్గంలోని పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జగద్గిరిగుట్టకు బస్ డిపోతో పాటు జూనియర్ కాలేజ్ ,బస్తీ దావఖానలను తీసుకొస్తానని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పన కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె. శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు కల్లూరి పున్నారెడ్డి, ఓబీసీ మహిళా మోర్చా మేడ్చల్ జిల్లా కార్యదర్శి అరకాల సుధ, నాయకులు మేకల సురేష్ రెడ్డి, మహేందర్, ఓరుగంటి నరేష్ గౌడ్, వసుంధర, గండి రాజు యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు భరోసా బీఆర్ఎస్

● ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు భరోసాగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ పరిధి న్యూ లాల్ బహదూర్ నగర్, శ్రీనివాస్ నగర్, పద్మశాలి బస్తీ, వివేకానంద నగర్, రోడా మేస్త్రి నగర్, వల్లభాయ్ పటేల్ నగర్ ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ రషీద బేగం, డివిజన్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీలతో కలిసి ప్రచారం ముమ్మరం చేశారు. ఆయా ప్రాంతాలవాసులు ఎమ్మెల్యేకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో తనను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమృత పదార్థం, అమృత పానీయం షాప్ ప్రారంభించిన వడ్డేపల్లి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పాపారాయుడు నగర్‌లో నాగరాజు, గోపిలు నూతనంగా ఏర్పాటు చేసిన అమృత పదార్థం, అమృత పానీయం షాప్‌ను శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా నాగరాజు, గోపిలకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని, స్వచ్ఛమైన ఆర్గానిక్ ఫుడ్ అందించి వినియోగ దారుల మన్నలను పొందాలని తెలిపారు. ఈ వ్యాపారంలో తగిన గుర్తింపు తెచ్చుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు వడ్డేప ల్లి రాజేశ్వర్ రావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో హరి చంద్ర ప్రసాద్, పద్మావతి, ఈశ్వర్, నాగరాజు, ఉష, గోపి, దేవి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల మాటలకు మోసపోవద్దు



● కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఇండ్లు లేవని 130 డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సూరారం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కె.పి వివేకానంద్‌ని భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. డఅఆర్ఎస్ పార్టీని ముచ్చటగా మూడోసారి గెలిపించేందుకు నవంబర్ 3న జరిగే ఎన్నికలలో మూడో నెంబర్ పై ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కే మరోమారు ఓటు వేసి గెలిపించాలి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధికి పాటుపడే గాంధీకే మరోమారు ఓటు వేసి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కోరారు. శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గత తొమ్మిదిన్నరేండ్లుగా శేరిలింగంపల్లి నియోజ కవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు అరెకపూడి గాంధీ అని హైదర్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 100 కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్‌లోని అన్ని



కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగు నీటి సౌకర్యం, డ్రయినేజీలు, వరద నీటి కాలువలు, పార్కులు మౌలిక వసతులను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కరిస్తాం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట పరిధిలోని త్రిపుర ల్యాండ్ మార్క్ 2 విల్లాస్‌కి చెందిన నర్సారెడ్డి బాలిరెడ్డి విజ్ఞప్తి మేరకు శుక్రవారం గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కాలనీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నాలా, త్రాగునీరు, డ్రయినేజీ సమస్యలను అడిగి తెలుసుకుని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నిటిని తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు పూర్తి మద్దతు తెలియజేశారు.

కేసీఆర్ న్యాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మొదట నిలి-చింది



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలిపే లక్ష్యంగా ధర్మారెడ్డి ఫెస్ 2..ఎస్ ఎస్ కాలనీ ,వసంత్ నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ 1, 6వ ఫేస్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 2 మాధవరం కృష్ణారావు కారు గుర్తుపై ఓటు వేసి అందరూ అభివృద్ధికి పట్టం కట్టాలని తెలిపారు. మనకి కష్టం ఉంది అనగానే వెంటనే వచ్చి సహాయం చేసే మంచి మనిషి మాధవరం కృష్ణారావు అని అన్నారు. ఎంతో సురక్షితంగా హైదరాబాద్ మహానగరాన్ని తీర్చిదిద్ది పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన సంస్థలు తీసుకొచ్చిన మంత్రి కేటీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అఖండ మెజారిటీ తీసుకొచ్చే విధంగా మన ఎమ్మెల్యే కృష్ణారావుని గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రయోజనాల కోసం బీజేపీ పనిచేస్తోంది



- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణలో రాజకీయాలు కారు పార్టీ కేవలం ఒక కుటుంబానికే పరిమితంగా ఉందిని బిజెపి పార్టీ దేశ ప్రయోజనాల కోసం పని చేస్తుందని ప్రస్తుతం ఉన్న కారు బేకర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తెలంగాణకు విచ్చేసిన రాజ్‌నాథ్‌సింగ్ శుక్రవారం సాయంత్రం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని గాయత్రి గార్డెన్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంకిస్తూ ప్రపంచంలో భారతదేశానికి ఎనలేని పేరు కీర్తి ప్రతిష్టలు కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సాధ్యమైందన్నారు. ఇంతకుముందు ప్రజా అవసరాల వస్తువులతోపాటు రక్షణ శాఖ అవసరాలకు దిగుమతులు చేసుకునే వారమని ఇప్పుడు మన దేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి చేయటం విశేషమన్నారు. తెలంగాణలో కేవలం కుటుంబానికి మాత్రమే పాలన పరిమితమైందని దానివల్ల ప్రయోజనం లేదని అభివృద్ధి గాని ప్రజాసంక్షేమం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశలో కొనసాగాలంటే కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలోనూ తెలంగాణలోనూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పట్టం కట్టడం ఖాయం





- అభ్యర్థి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పట్టం కట్టడం ఖాయం అని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అధికారం ఎవరి సొత్తు కాదని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొందరు బలవంతులు ప్రజలను ఇబ్బందులు పెడుతూ అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. చట్టాన్ని ఉపయోగించి అధికారుల దుర్వినియోగం చేస్తే భవిష్యత్తులో బారి మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. ఈ పోరులో న్యాయమే గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసి సోనియమ్మకి తెలంగాణ రాష్ట్రాన్ని గిఫ్ట్ ఇచ్చి ఋణం తీర్చుకుందామన్నారు. మీ కుటుంబ పాలన ఈ రాష్ట్రంలో ఇంక చెల్లదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీరు చేసిన అక్రమాలని అవినీతిని బయటకు తీసి చరసాలకు పంపే బాధ్యత మేము తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ బబా రేష్మ, జబ్బార్ ఖాన్, మోహిజ్, రాహుల్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : భారత దేశంలో అన్ని మతాలు ఒక్కటేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శుక్రవారం చాలా పవిత్రమైన దినము కాబట్టి పతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్‌లో ముస్లిం సోదరులతో కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మమ్ములని చాలా అరాచకంగా వ్యవహారిస్తున్నారు అని అన్నారు. మమ్ములను చాలా ఇబ్బందిగా చేస్తున్నారు అని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది ఎవరు బయపడకండి మీకు నేను అల్లవేళలా అండగా ఉంటానని భరోస ఇచ్చారు. ఈ సందర్భంగా అన్నా తమ్ముడు లాగా హాయ్ బాయ్ అంటూ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : బీఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పతేనగర్ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ నుండి 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు- రాజు, సూరజ్ ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ప్రకటించిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, 26 కులాల డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లను ప్రజలకు వివరించడంతో పాటు, సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బాలానగర్ పతేనగర్, కుకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, ఓల్డ్ బోయినపల్లి, మూసాపేట్, బేగంపేట్, అల్లాపూర్, బాలాజీ నగర్‌లలో చేసిన ప్రచారానికి ప్రజల నుండి బ్రహ్మాండమైన స్పందన వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలకులు ప్రజా సేవకులు కాదని ప్రజా ద్రోహులని వివరించారు. కాంగ్రెస్ రాజ్యంతోనే పేదల సంక్షేమం సాధ్యమని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని తనను భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శివకుమార్, రమేష్, శ్రీనివాస్ కుమార్, రాహుల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



వెన్నెలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- తిరుమలగిరిలో విజయశాంతి రోడ్ షో.. కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేయాలని పిలుపు

నవతెలంగాణ కంటోన్మెంట్

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలకు మద్దతుగా శుక్రవారం రాత్రి విజయశాంతి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబద్ధాల మాటలతో మోసపూరిత పూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ 9ఏండ్ల కాలం నుండి తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ రాజ్యాధికా రాన్ని అనుభవిస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిని ఈసారి ఇంటికి, ఫాంహౌస్‌కు పరిమితం చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం పచ్చి మోసం చేస్తుందని సంక్షేమ పథకాలు అందరికీ ఇవ్వకుండా కేవలం వారి కుటుంబ ఆస్తులు పెంచుకోవడానికే అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా అభివృద్ధి చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ సంక్షేమం పేరిట అబద్ధం మాటలు చెప్పి ప్రజలను విస్మరిస్తున్నారని ఆమె అన్నారు. డబల్ బెడ్‌రూం, సంక్షేమ పథకాలు, అర్హులైన వారికి అందకుండా కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయన్నారు. ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెలను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజా గాయకుడు గద్దర్ ఎంతో కృషి చేశారని గుర్తించి ఒకసారి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పారసాని రామ్ కుమార్, రైమండ్ ఆర్వాడ్,యాదవ్ బాలరాజు, శ్రీనివాస్ గౌడ్, జీవీ రమేష్, వెంకటేష్, సంజీవ్, బంగారు సదా, నరసింహన్, బాబురావు, నాగేష్ యాదవ్, బాలాజీ యాదవ్ కింద బల్వంత్ రెడ్డి హాజరయ్యారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 25 2023 | www.navatelangana.com

అబిడ్స్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అబిడ్స్ లీటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారంణ యూనిట్ 1టీ ఆర్‌టీ బీటీవై హైదరాబాద్ గ్రూప్ నేషనల్ కెడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ ఆధ్వర్యంలో శాంతిర్యాలీని చేపట్టారు. ఇందులో భాగంగా భాగ్యనగరంలోని ప్రజలంతా కుల మత భేదాలు లేకుండా, ఐకమత్యంతో, శాంతి సమా ధానాలతో మతసామరస్యాన్ని నెలకొల్పే దిశగా కృషి చేయా లని, మత విద్వేషాలను రెచ్చగొట్టే వారి మాటలు వినకుండా శాంతిస్థాపనకు తోడ్పడాలని సందేశాన్ని ఇచ్చారు.



'వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

- మహేశ్వరం, ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



వనరులను సద్వినియోగం చేసు కోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నా యని మహేశ్వరం, ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎటువంటి వనరులు లేని చిన్నచిన్న దేశాలు సైతం అభివృద్ధి చెందుతున్నా అన్ని వనరులు, టెక్నాలజీ ఉన్నా భారతదేశం మాత్రం అభివృద్ధి చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మ్యానిఫెస్టో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం నుంచి పల్లకి గుర్తు, ఎల్బీనగర్ నుంచి క్రేన్ గుర్తుతో బరిలో నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. తనను త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు.

21 స్థానాల్లో టీఆర్ఎస్ పార్టీ పోటీ

- పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల తెలంగాణ రాజ్య సమితి పార్టీ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 21 నియోజకవర్గ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) పార్టీ మల్కాజ్ గిరి నియోజకవర్గ అభ్యర్థి కొండపాక కనకయ్య ఎల్బీనగర్ అభ్యర్థి రూపాల లింగస్వామి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ ఈ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణం కోసం రూ.6 లక్షలు, ఒకటి నుంచి మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.3 లక్షల వరకు క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పిస్తామని, 45 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయస్సు కలిగిన రైతులందరికీ నెలకు రూ.5 వేల పెన్షన్, గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు, నిరుద్యోగులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పబ్లిక్ సర్వీస్-1 కమిషన్, ప్రైవేట్ సెక్టార్ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ప్రతి కుటుంబంలో సభ్యులందరికీ ఆరోగ్య భీమా పథకం కింద రూ.10 లక్షల వరకు భీమా కవరేజీ సౌకర్యం కల్పిస్తామని, వివిధ కుల వృత్తుల వారికి ప్రతి కుటుంబంలోని ఒకరికి 1 లక్ష 50 వేల జీరో



వడ్డీ రుణాలు అందిస్తామని, రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ కల్పిస్తామని హామీలు ఇచ్చారు. తమ పార్టీ బలపరిచిన 21 నియోజవర్గ స్థానాల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రసమల్ల సంతోష్ కుమార్, రూపాల శ్రీకాంత్, అశోక్, మనోజ్ కుమార్, లత, శిరీష, అంజనీ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు చీఫ్ జస్టిస్ నుంచి విరాళం సేకరించిన కలెక్టర్



నవతెలంగాణ- సిటీబ్యూరో

మతసామరస్య ప్రచారం, విరాళాల సేకరణ వారోత్సవం సందర్భంగా ఫ్లాగ్ డేను పురస్క రించుకొని శుక్రవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆ రాదే ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మర్యాదపూర్వకంగా కలిసి విరాళాన్ని సేకరించారు. నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మనీ ఆదేశానుసారం ఈ నెల 19 నుంచి 25 వ తేదీ వరకు మతసామరస్య ప్రచార వారోత్స వం గా నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రజల్లో మతసామరస్యం పట్ల అవగాహన, జాతీయ సమైక్యత , సౌభ్రాతృత్వం పై సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు తదితరులను ఏర్పా టు చేసి ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాలను సేకరిస్తారు. సేకరించిన విరాళాలను మత కుల టెర్రరిస్ట్ ఘర్షణలలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ చిన్నారుల పునరావాసానికి వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్ రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌ని కలిసిన బీసీ ఫెడరేషన్ కులాల సమితి నాయకులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దురారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి మద్దతు తెలిపినట్లు చెప్పారు. అనంతరం వారు కొఠిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూ రానున్న ప్రభుత్వాలు ఫెడరేషన్లకు పాలక మండలి ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంపు ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలన్నారు. ఎంబీసీలకు బడ్జెట్ కేటా యించి పాలక మండలి ఏర్పాటు చేయాల న్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయించకుండా పాలక మండలి వేయకుండా ఫెడరేషన్ కులా లను చాలా చిన్న చూపు చూసిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఓడించడానికి, మన డిమాండ్లను బలపరుస్తున్న కాంగ్రెస్‌కి వెన్నుదన్నుగా నిలవాలని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కన్వీనర్ భాస్క రుడు, రాష్ట్ర కార్యదర్శి చేర్యాల రాకేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సంఘ వీరప్ప, పసుపులేటి కర్ణాకర్, గుంజా సాయి , రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వెన్ను అరుణ, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బొగ్గుల సునీత, వేణు, వీరన్న, రావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ గుప్తకు పితృ వియోగం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



గోషామహాల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సం తోష్ గుప్తాకు పితృ వియోగం కలిగింది. గత కొద్ది రోజులుగా సంతోష్ గుప్త తండ్రి పురుషోత్తం గుప్త అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్ల వారుజామున మృతి చెందారు. ఈ వార్త తెలు సుకున్న బీఆర్ఎస్ నాయకులు, సంతోష్ గుప్తాను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశా రు. పురుషోత్తం గుప్త రాష్ట్రం కోసం పోరాటం చేసి ననాయకుడు,రాష్ట్రం సాధన కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివని వివిధ పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, డి మోహన్, రామ్ చందర్ రాజు, నగం కార్పొరే టర్లు, వివిధ పత్రికల జర్నలిస్టులు జి.వీరేష్, రవి, సతీష్ కుమార్,అమర్‌నాథ్,మల్లేష్ సుల్తాన్ బజార్ వ్యాపారులు,పార్టీకార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

'ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తా

- సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు శ్రీరామరక్ష
- హిమాయత్‌నగర్ డివిజన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని ఖైర తాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఆవి ర్భావం తర్వాత బీఆర్ఎస్ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్‌లోని చంద్రనగర్ బస్తీ, ముత్యాలబాగ్, బగ్గీఖా నా ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్ కలిసి ఇం టింటికి కేసీఆర్ భరోసా, డివిజన్‌లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఈ నెల 30న జరిగే పోలింగ్ లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని దానం నాగేందర్ ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు ఖైరతాబాద్ నియోజక వర్గంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజయానికి కృషి చేస్తాం

- బీఆర్ఎస్ యువ నాయకుడు తలారి దినకరన్

నవతెలంగాణ - ముషీరాబాద్



ఎమ్మెల్యే ముఠా గోపాల్ విజయానికి కృషి చేస్తాం అని బీఆర్ఎస్ యువ నాయకుడు తలారి దిన కరన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గం లోని పలు బస్తీల్లో ఎమ్మె ల్యే ముఠా గోపాల్‌కు మద్దతుగా నాయకులు తలారి దినకరన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం ఆదర్శవంతమైన నేర్చుకోవాలి తీర్చిదిద్దారని అందుకు ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ కు మద్దతు తెలుపుతున్నారు అన్నారు. ఆయన గెలుపుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.



ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గోవర్ధన్ రెడ్డి కారును కవాడిగూడ మెయిన్ రోడ్ సెంటర్ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేశారు.

నవ తెలంగాణ - ముషీరాబాద్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
16
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

మీజిల్స్, డిఫ్తీరియా కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మీజిల్స్, డిఫ్తీరియా కేసులు నమోదైతే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆనంద్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతితో కలిసి షాపూర్‌నగర్‌లోని యూపీహెచ్‌సీలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ ఏఎన్ఎం, ఆశాలకు ప్రత్యేక టీకా డ్రైవ్ నిర్వ హించాలని ఇటీవల ఆదేశాలు జారీ చేశారని, పిల్లల వయస్సు ప్రకారం అవసరమైన టీకాలు వేయకుండా ఉండకూడదని ఆదేశించారు. టీ-డయాగ్నస్టిక్, ఎన్‌సీడీ, ఏఎన్‌సీ, ఇమ్యునైజేషన్, ఓపీ సేవల కోసం సమర్థవంతంగా అమలు చేయాలన్సిన అవసరాన్ని కూడా వివరించారు.

రిజర్వ్ బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్‌లు,

సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను కట్టు దిట్టంగా పూర్తి చేశామని మేడ్చల్-మల్కా.జిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వ్ బ్యాలట్ యూనిట్లు, 47 కంట్రోల్ యూనిట్లు, 155 వీవీ పాట్‌లు 20, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకూ ఈవీఎంల తరలింపు పూర్తయ్యిందన్నారు. పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తినా ఓటింగ్‌కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటాయిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్‌లో ఉన్న బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వీవీ పాట్‌లు, ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా చేపట్టినట్టు తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు 15, కంట్రోల్ యూనిట్లు 30, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, వీవీ పాట్‌లు 10, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు 2, కంట్రోల్ యూనిట్లు 35, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు 10, కంట్రోల్ యూనిట్లు 30, వీవీ పాట్‌లు 10 ర్యాండమైజేషన్ ప్రక్రియతో కేటాయించామని తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఈవీఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలోకి వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని స్పష్టం చేశారు.

వ్యక్తిగత క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన, పుస్తక పఠనం వంటి వాటిని అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ జిలానీ సూచించారు. శుక్రవారం ఆరోరా కాలేజీలో ఆలాప్ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాల అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా ఎంతో ప్రేరణ లభిస్తుందన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య బుద్ధులను అందించడం ద్వారా మంచి సమాజ నిర్మాణం ఏర్పడుతుందన్నారు. ఈసందర్భంగా ఎంబీఏ, ఎంసీఏ రూపొందించిన డీవీడీని క్వానిట్ టెక్నో సాఫ్ట్ సీఈఓ అమర్నాథ్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రథోష్ చంద్ర పట్నాయక్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

లాస్య నందితకు పెరుగుతున్న మద్దతు



నవతెలంగాణ- కంటోన్మెంట్

ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్ది కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎల్ అభ్యర్థి లాస్య నందితకు పలు స్వచ్ఛంద సంస్థలు పార్టీల మద్దతు పెరుగుతోంది. కంటోన్మెంట్ విలీనం కోసం పోరాడటం చేస్తున్న కంటోన్మెంట్ మంచి వికాస్ వారి మద్దతును ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం లాస్య నందిత క్యాంప్ కార్యాలయానికి చేరుకొని పత్రాన్ని కరపత్రాన్ని కూడా ఆవిష్కరించారు. అంతకుముందు టీఎంఆర్‌పీఎస్ నాయకులు కూడా లాస్య నందితను కలిసి నుండి కలిసి సంపూర్ణ మద్దతు వారి మద్దతును ప్రకటించారు. అనంతరం ఇటుక రాజా ఆధ్వర్యంలో ఆమె క్యాంపు కార్యాలయంలోనే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సాయన్న బిడ్డకు అండగా ఉంటామంటూ టీఎంఆర్‌పీఎస్ ప్రకటించారు. ఈ మేరకు ఫౌండర్ ప్రెసిడెంట్ ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ...దివంగత ఎమ్మెల్యే సాయన్న మచ్చలేని నాయకుడని అలాంటి నాయకుడి కూతురైన లాస్యనందితకు అండగా ఉంటారని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. దళితులకు అన్నివిధాలుగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో టీఎంహెచ్‌డీ రాష్ట్ర నాయకులు ఎల్. పెద్దరాజు, శివకుమార్, తరుణ్, ఇటుక గోపి, రామారావు, జాన్సన్, ధీరజ్, గిరి, వెంకట్, శ్రీనివాస్, జాన్, శివకుమార్, నాగేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థికి కంటోన్మెంట్ మంచి వికాస్ మద్దతు



నవతెలంగాణ- కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభర్థి లాస్య నందితకు కంటోన్మెంట్ మంచి వికాస్ పూర్త మద్దతిస్తున్నట్లు వికాస్ మంచ్ కార్యదర్శిర్ ఎస్ రవీందర్ అధ్యక్షులు గడ్డం మీడియాకు చెప్పారు. శుక్రవారం అభ్యర్థి లాస్య నందితను కలిసి వారి మద్దతు చెప్పామని అందుకు సంబంధించిన కరపత్రాన్ని అభ్యర్థి లాస్య నందిత చేతు మీదగా ఆవిష్కరించినట్లు కార్యదర్శి రవీందర్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల్ని జీహెచ్‌ఎంసీలో వీలైనంత చేసేందుకు ఐటీ మంత్రి కేటీఆర్ కెసిఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలో వస్తే తప్పకుండా కంటోన్మెంట్ బోర్డు జీహెచ్‌ఎంసీల వీలిన అయిపోతుందని మంచి వికాస్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

మాగంటి గోపీనాథ్‌కు మా మద్దతు



ఎర్రగడ్డ డివిజన్‌లోని అపార్టుమెంట్ నివాసులను కలిసిన మాగంటి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఎర్రగడ్డ డివిజన్‌లోని లక్ష్మి కాంప్లెక్స్ నివాసులను మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించి, అపార్టుమెంట్ వాసులతో కలిసి మాట్లాడారు. అపార్టుమెంట్ వాసులు మాట్లాడుతూ తీవ్రమైన డ్రైనేజీ సమస్యను కలుషిత నీటి నివారణకు శాశ్వత పరిష్కారాన్ని ఇతర నాయకులు ఎవరు పట్టించుకోలేదని మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో ఆ సమస్యలకు ఫుల్ స్టాఫ్ పెట్టారని తెలిపారు. ఆ కృతజ్ఞతతో ప్రతి ఒకరు ఆలోచించి ఓటు వేయాలని అపార్టుమెంట్ వాసులు అందరు వారికి పూర్తి మద్దతు తెలి పారు. నిత్యం ప్రజలలో అందుబాటులో ఉంటు ప్రజా సేవకుడైనా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌కు హ్యాట్రిక్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మద్దతు తెలియజేసారు. లక్ష్మి కాంప్లెక్స్ అధ్యక్షుడు రఘు నందన్, శంకర్ గౌడ్, రజనీకాంత్, కుమార్, నాని, ఆసిఫ్, డాక్టర్ రాజేందర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు సంజీవ్, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.



గోపీనాథ్‌కు మద్దతు తెలిపిన వాసవి బృందావన అపార్టుమెంట్ వాసులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఎర్రగడ్డ డివిజన్‌లోని వాసవి బృందావనం అపార్ట్‌మెంట్‌లో సందర్శించి అపార్ట్‌మెంట్ వాసులతో ముచ్చటించి ,వారి ముఖ్యమైన డ్రైనేజీ సమస్యను అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. వాసవీ బృందావనం అపార్ట్‌మెంట్ వాసులు అందరు వారి పూర్తి మద్దతు అభివృద్ధి సీఎం చంద్రశేఖర్‌రావుకు, నిత్యం ప్రజలలో అందుబాటులో ఉంటు ప్రజా సేవకుడైనా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఇద్దరు హ్యాట్రిక్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటూ మద్దతు తెలియజేసారు. వాసవీ బృందావనం అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు మిస్టర్ వీర గుప్తా ,ఉపాధ్యక్షుడు సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి ఎన్ రవీంద్రనాథ్ ,భాస్కర్ రెడ్డి, శ్యామ్ సుందర్, భాస్కర శర్మ, శ్యామ్ బాబు, మధుసూధన రెడ్డి, భాస్కర్, మొహంతి,పవన్ కుమార్, వీర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుకు ఓయూ విద్యార్థుల మద్దతు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల వ్యవస్థాపక జాయింట్ యాక్షన్ కమిటీ సికింద్రాబాద్‌లో డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. చిలకలగుడా లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓయు జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సమావేశమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా పద్మారావు గౌడ్ నిరంతరం శ్రమించి కీలక పాత్రను పోషించడంతో పాటు విద్యార్థుకు వెన్నుదన్నుగా నిలిచారని దత్తాత్రేయ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వివరించారు. ఉద్యమ సందర్భంలో విద్యార్థులకు అండదండగా నిలవడంతో పాటు నిరంతరం తమ శ్రేయస్సుకు పద్మారావు గౌడ్ కృషి చేశారని ప్రశంసించారు. అందుకే ఎన్నికల్లో ఆయనకు బేషరతుగా మద్దతు తెలపాలని నిర్ణయించుకున్నామని, ఆయనకు మద్దతుగా ప్రచారం కూడా చేస్తామని తెలిపారు. జేఏసీ నేతలు పసరకొండ్ కిషోర్, వెంగోండ్ అనిల్ ప్రజాపతి, మనీష్ నరదాస్, నవీన్, మహేందర్, నరేశ్ పాల్గొన్నారు. పద్మారావు గౌడ్ వారికీ కృత్షతలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకుల ప్రయోజనాలను పరిరక్షిం చేందుకు తన కృషిని కొనసాగిస్తానని పేర్కొన్నారు.

అలకుంట హరి ఆధ్వర్యంలో ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ తరఫున సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుకి మద్దతుగా శుక్రవారం యూత్ వింగ్ నేత అలకుంట హరి ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మల్కాజిగిరి రోడ్‌షోలో మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని మంత్రి కేటీఆర్ తెలిపారు. మీరు ఏ గుండాలకు భయపడవద్దని మీకు అండగా నేను ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల వంశీధర్‌రావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



17

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | నవంబర్ 25 2023 | www.navatelangana.com

పోతులూరి కాలజ్ఞానం సర్వమత సమానత్వం

నవతెలంగాణ-హైదరాబాద్

కాలజ్ఞాని, దార్శనికుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్తగా నిలిచిన పోతులూరి వీరబ్రహ్మం సర్వమత సమానత్వాన్ని ప్రతిష్ఠించిన మహాప్రవక్త అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్ పై వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి జూలూరు గౌరీశంకర్ పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన విశ్వకర్మలను ఉద్దేశించి మాట్లాడుతూ మాదిగకక్కయ్య, దూదేకుల సిద్ధయ్య నుంచి సబ్బండ వర్ణాలను ఏకం చేసి సమభావాలను ప్రజల మనస్సుల్లో నాటిన మహనీయుడు పోతులూరి అన్నారు. పోతులూరి తన రచనల ద్వారా సామాజిక విప్లవాన్ని సృష్టించారన్నారు. మూఢ విశ్వాసాలపై ధ్వజమెత్తి మానవాళికి జ్ఞానోదయాన్ని కలిగించారన్నారు. కులమత వర్గ వర్ణాలకు అతీతంగా ఆయన కాలజ్ఞానాన్ని ప్రబోధించారన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలలో విశ్వకర్మీయుల సహకారంతో పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞాన ఉపన్యాసాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. వీరబ్రహ్మం కాలజ్ఞానాన్ని ఈ తరం లోతుగా చదువుకుంటే సమాజంలో సమానత్వం ఎంతో బలంగా ప్రతిష్ఠించబడుతుం



దన్నారు. కులమత ఆధిపత్య తత్వాలను తిప్పికొట్టేందుకు కాలజ్ఞానం జ్ఞాన ఆయుధంగా ఉపయోగపడు తుందన్నారు. సమభావం, సమరాజ్యాన్ని కోరుకున్న పోతులూరి రచనలను ముద్రించి విస్తృతంగా అన్ని వర్గాలకు అందించవలసిన బాధ్యతను నిర్వర్తిస్తామని జూలూరు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమెరికాలో స్థిరపడ్డ తెలంగాణ విశ్వకర్మీయుడు తంగెళ్ళపల్లి రమేష్, బ్రిటన్ లో స్థిరపడ్డ పాలస గురుమూర్తి, విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్లూరి రవీంద్రాచారి, సంకోజు రాఘవేందర్, కన్నెగంటి వెంకటరమణ, చింతోజు మాధవరావు, కొలనూరు శ్రీనివాసాచారి, తాడూరి శ్రీనివాసాచారి, డా. నరేందర్, అన్నభీమోజు జితేందర్, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలి

- స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకే మా మద్దతు
- తెలంగాణ తూర్పు కాపు సంక్షేమ సంఘం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి చేరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని తెలంగాణ తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్లు హేమసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాస్ రావు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ దాదాపు ఆరు దశాబ్దాల నుండి బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాల ప్రజలు తెలంగాణలో నివసిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డారని, 2014లో రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర



బీసీ జాబితా నుండి 26 బీసీ కులాలను తొలగించి బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో ఈ 26 కులాల ప్రజలు ఎంతో నష్టపోయారని ఆయన తెలిపారు.ఒక ఇంటిలో ఒకే కుటుంబంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పుట్టిన పిల్లలు బీసీలు, రాష్ట్రం ఏర్పడ్డ తరువాత పుట్టిన పిల్లలు ఓసీలు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ఈ విధానం దేశంలోని ఏరాష్ట్రంలో లేదన్నారు. బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి చేరుస్తామని హామీ ఇచ్చిన పార్టీలకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం తుమరాడ శ్రీనివాస్ రావునాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా బీసీ జాబితా నుండి 26 బీసీ కులాలను తొలగించి వారి పిల్లల భవిష్యత్తును బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలు, మద్దతుపై తెలంగాణ తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ జాబితా నుండి 26 బీసీ కులాల 'ఆత్మీయ సమ్మేళనం'హైదరాబాద్, మూసాపేట్, రాయల్ ఫంక్షన్ హాల్‌లో నేడు (శనివారం) జరుగుతుందని, తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని, బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి చేరుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకు మద్దతుపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేషాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు బలమైన గళం వినిపిస్తున్న డిబిపి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళితుల ఐక్యత కోసం ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ కుట్రలను ఎదుర్కొంటూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గత 25 ఏళ్లుగా తమ పార్టీ బలమైన గళం వినిపిస్తున్నట్లు దళిత బహు జన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు.శుక్రవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ కొంత మంది మాల మహానాడు నేతలుగా చెలామణి అవుతూ చిల్లర బ్రోకర్లుగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన కేసీఆర్ పార్టీకి పార్లమెంట్ లో వర్గీకరణ బిల్లు పెడితే కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించిన కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిలకు మద్దతుగా ప్రకటించడం అత్యంత సిగ్గు చేటన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటూ మాలల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన దోపిడీ కులాల పార్టీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. తమ పార్టీ పోటీ చేయలేని స్థానాల్లో



ఆర్.పి.ఐ స్వ తంత్ర అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బహు జన పార్టీ అభ్యర్థులకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, అడ్వకేట్ డాక్టర్ వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జెఎస్.రావులు మద్దతు ప్రకటించారు.ఇందుకుగాను పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వ జనుల శ్రేయస్సు పోతులూరి వీరబ్రహ్మేంద్ర సందేశం

సాహిత్య అకాడెమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

నవతెలంగాణ-కల్చరల్

కాలజ్ఞాని, దార్శనికుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్తగా నిలిచిన పోతులూరి వీరబ్రహ్మం కాల జ్ఞానం సందేశం సర్వ జనుల శ్రేయస్సు అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్‌పై వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి జూలూరు గౌరీశంకర్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగకక్కయ్య, దూదేకుల సిద్ధయ్య నుంచి సబ్బండ వర్ణాలను ఏకం చేసి సమభావాలను ప్రజల మనస్సుల్లో నాటిన మహనీయుడు పోతులూరి అన్నారు. పోతులూరి తన రచనల ద్వారా సామాజిక విప్లవాన్ని సృష్టించారన్నారు. మూఢవిశ్వాసాలపై ధ్వజమెత్తి మానవాళికి జ్ఞానోదయాన్ని కలిగించారన్నారు. కులమత వర్గ వర్ణాలకు అతీతంగా ఆయన కాలజ్ఞానాన్ని ప్రబోధించారన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలలో విశ్వకర్మీయుల సహకారంతో పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞాన ఉపన్యా



సాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. వీరబ్రహ్మం కాలజ్ఞానాన్ని ఈ తరం లోతుగా చదువుకుంటే సమాజంలో సమానత్వం ఎంతో బలంగా ప్రతిష్ఠించబడు తుందన్నారు. సమభావం, సమరాజ్యాన్ని కోరు కున్న పోతులూరి రచనలను ముద్రించి విస్తృతంగా అన్ని వర్గాలకు అందించవలసిన బాధ్యత ను నిర్వర్తిస్తామని జూలూరు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమెరికాలో స్థిరపడ్డ తెలంగాణ విశ్వకర్మీయుడు తంగెళ్ళపల్లి రమేష్, బ్రిటన్ లో స్థిరపడ్డ పాలస గురుమూర్తి, విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్లూరి రవీంద్రాచారి, సంకోజు రాఘవేందర్, కన్నెగంటి వెంకట రమణ, చింతోజు మాధవరావు, కొలనూరు శ్రీనివాసాచారి, తాడూరి శ్రీనివాసాచారి, డా. నరేందర్, అన్నభీమోజు జితేందర్, రామ్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్, మాక్ పోలింగ్ త్వరగా పూర్తి చేయాలి

జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల కమిషనింగ్ , మాక్ పోలింగ్ త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల అధికారులను హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శుక్రవారం చాంద్రాయణగుట్ట, గోషామహల్, మలక్ పేట ,యాకుత్ పుర నియోజకవర్గాలకు చెందిన డీఆర్సీలను సందర్శించి అక్కడ జరుగుతున్న కమిష నింగ్, మాక్ పోలింగ్ ను తనిఖీ చేశారు. కలెక్టర్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కమిష నింగ్, మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈవీఎంల కమిష నింగ్ త్వరగా పూర్తి చేయాలని ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని ఈసీఐఎల్ సాంకేతిక నిపుణుల కు కలెక్టర్ సూచించారు. మాక్ పోలింగ్ నిర్వహించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై, కౌంటింగ్ జరిగే రోజు లెక్కింపు కౌంటర్ల



ఏర్పాటుపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సుశీల తెలుగు సినీ గాన మాధుర్యం మరువం

నవతెలంగాణ-కల్చరల్

పి.సుశీల తెలుగు సినీ గాన మాధుర్యం మరువలేనిదని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ కొని యాడా రు. శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ సీల్ వెల్ కార్పొరేషన్ సంయుక్త నిర్వహణలో పద్మభూషణ్ పద్మవిభూషణ్ డాక్టర్ పి.సుశీల జన్మ దినంతో పాటు పుటపర్తి సాయి బాబా జయంతిని పురస్కరించుకొని రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై సినీ పాటలతో పాటు సాయి భజన్స్ గానం చేశారు. ప్రముఖ గాయకులు ఆమనితో పాటు రాజన్ సుభాష్, శ్రీనివాస్,కల్యాణి, శైలజ, రవీంద్ర, రమేష్ తదితరులు మధురమైన పాటలను భక్తి గీతాలను ఆలపించారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	61,970	-	---
22 క్యారెట్లు	56,800	-	---
కిలో వెండి	79,200	-	---



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 82
రిటైల్ (లైవ్)	రూ. 104
స్కిన్‌తో	రూ. 151
స్కిన్‌లెస్	రూ. 172

బిజినెస్

ఇల్లు కొనేవారికి కొత్త పథకం తెస్తాం

- నికరంగా ఆరున్నరేండ్లే పాలించాం
- తెలంగాణ కోసం చచ్చేంతా మమకారం : క్రెడాయ్ సమావేశంలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

కొత్తగా ఇల్లు కొనుగోలు చేయాలనుకుంటున్న మధ్యతరగతి ప్రజల కోసం త్వరలో కొత్త పథకం తీసుకు వస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. దీనిపై సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారన్నారు. రుణం తీసుకుని ఇల్లు కొనే మధ్యతరగతి వారికోసం ప్రభుత్వం కొత్త పథకం తేవాలనుకుంటుందన్నారు. శుక్రవారం నగరంలోని హెచ్ఐసిసిలో క్రెడాయ్ నిర్వహించిన రియల్ ఎస్టేట్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. నగరం అభివృద్ధికి తాము అనేక ప్రణాళికలు కలిగి ఉన్నామన్నారు. గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో కరోనా, ఎన్నికల వల్ల ఆరున్నరేళు మాత్రమే నికరంగా పరిపాలించామని తెలిపారు. రెండేళ్లు కరోనాకే పోయిందన్నారు. సినీనటుడు రజనీ కాంత్‌కి కూడా హైదరాబాద్‌లో మార్పు అర్థమైందని.. కానీ ఇక్కడున్న గజినీలకు అర్థం కాలేదన్నారు. ఏపీ నుంచి వేరుపడినప్పుడు అనేక అనుమానాలు నెలకొనగా.. ప్రస్తుతం దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. మాది 6.5 ఏండ్లయితే.. వారిది 65 ఏండ్ల పాలన అని ప్రతిపక్షాలను ఉద్దేశించి అన్నారు. ఈ తక్కువ సమయం లో ప్రజల కనీస అవసరాలు అన్ని తీర్చగలిగామన్నారు. గడిచిన 25 ఏళ్లలో ఏళ్లలో తెలంగాణ ప్రాంతంపై ప్రభావం చూపిన నేతలు చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ మాత్రమేనన్నారు. చంద్రబాబు ఐటి వృద్ధికి పాటు పడితే, రాజశేఖర్ రెడ్డి పేదల కోసం పని చేయగా.. కానీ కేసీఆర్ హయాంలో ఐటి సహా పేదల వరకు అన్ని రంగాల వృద్ధి జరిగిందన్నారు. టిఎస్ ఐపాస్‌తో 27000 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామన్నారు. ప్రతి పక్షాలకు మమ్మల్ని తిట్టేందుకు ప్రజా సమస్యలు లేవని.. అందుకే మాకు అహంకారం అని తిడుతున్నారని పేర్కొన్నారు. మాకుంది అహంకారం కాదని ... తెలంగాణ కోసం చచ్చేంత మమకారమన్నారు. 3వ తేదీన తామే విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసే పార్టీకే ఓటు వేయాలని కెటిఆర్ కోరారు. 2047 నాటికి ఏపీ, తెలంగాణ, హిందూ, ముస్లిం లాంటి బేధాలు లేకుండా సమగ్ర వృద్ధి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

మహీంద్రా యూనివర్శిటీలో 'మహీంద్రా స్పోర్ట్స్ ఫీల్డ్' ప్రారంభం

- భారత్‌లో 'ఎఫ్ఐఎఫ్ఏ క్వాలిటీ' సర్టిఫికెట్ పిచ్‌ను కలిగిన మొదటి విశ్వవిద్యాలయం



నవతెలంగాణ-హైదరాబాద్

మహీంద్రా విశ్వవిద్యాలయంలో అత్యాధునిక 'మహీంద్రా స్పోర్ట్స్ ఫీల్డ్'ను మహీంద్రా విశ్వవిద్యాలయం చాన్సలర్ ఆనంద్ మహీంద్రా ప్రారంభించారు. 'ఎఫ్ఐఎఫ్ఏ క్వాలిటీ' సర్టిఫైడ్ పిచ్‌ను కలిగి ఉన్న మొదటి విశ్వవిద్యాలయం ఇది. రెండు జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌ను కూడా ప్రారంభించారు. మహీంద్రా విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు సీపీ గుర్నానీ, వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మెదురీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాల్గొనాలన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడంలో యూనివర్శిటీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన క్రీడాకారులను అభినందించారు. స్టాండర్డ్ ఓపెన్ కేటగిరీలో ఆర్చరీ వరల్డ్ ఛాంపియన్‌షిప్ 2023లో రెండు కాంస్య పతకాలు సాధించిన ఆర్యన్ పతి తన అసాధారణ ప్రదర్శనకు ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించిన యశ్వంత్ బుంగాకు గుర్తింపు లభించింది. సుహాస్ పంపన అండర్ - 23 దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లలో అరుణాచల్ ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనందున ప్రశంసించారు. రాష్ట్ర మహిళా త్రోబాల్ టీమ్‌లో స్థానం సంపాదించి కాంస్య పతకం సాధించిన ప్రణవి నరుకుల్లా, పూర్వ పెన్మచ్చ, శోభనలను అభినందించారు. ఈ ఏడాది జాతీయ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన జట్టుకు ప్రణవి వైస్ కెప్టెన్‌గా కూడా పనిచేశారు. అరవింద రెడ్డి మారమ్ టెక్నాలజీ రంగంలో అసాధారణ విజయానికి గుర్తింపు లభించింది. టెక్లూషన్ ద్వారా "ఆల్ డన్ రైట్" హ్యాకథాన్ 2023 లో ఛాంపియన్‌గా నిలిచారు. ఇది ఆమెకు మొదటి బహుమతిని అందించింది. దీంతో పాటు రూ.లక్ష నగదు కూడా లభించింది. ఎఫ్ఐఎఫ్ఏ క్వాలిటీ-సర్టిఫైడ్ స్పోర్ట్స్ ఫీల్డ్ క్రీడలు, విద్య రెండింటిలోనూ నైపుణ్యాన్ని పెంపొందించడానికి మహీంద్రా విశ్వవిద్యాలయం నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

ఏథర్ ఎనర్జీ ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై ప్రకటన

నవతెలంగాణ-హైదరాబాద్

ఏథర్ ఎనర్జీ సీఈఓ తరుణ్ మెహతా ఇటీవలి తన ట్వీట్లో 2024 కోసం కంపెనీ ప్రతిష్టాత్మక ప్రణాళికలను ఆవిష్కరించారు. బెంగళూరు వీధుల్లో కనిపిస్తున్న తమ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ స్పై షాట్ల చుట్టూ అల్లుకున్న అంచనాలను ఇది మరింత ధృవీకరిస్తుంది. సౌకర్యం, విస్తారమైన పరిమాణం, స్థోమతని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన పెద్ద, కుటుంబ-ఆధారిత స్కూటర్కు ఉన్న డిమాండ్ను పరిష్కరించేందుకు ఏథర్ ఎనర్జీ నిబద్ధతను ఈ ట్వీట్ చాటి చెబుతుంది. భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ బెంగుళూరు వీధుల్లో ఒక కొత్త, ఉత్కంఠ రేకెత్తించే మోడల్ను పరీక్షిస్తున్నట్లు ఇటీవల ఇంటర్నెట్లో వార్తలు వచ్చాయి. బ్రాండ్ గుర్తింపు కనిపించకుండా రహదారులపై నడిపిన వాహనం ఏథర్ సిగ్నేచర్ స్పోర్టీ డిజైన్ను సూచించింది. ఇది కంపెనీ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ స్కూటర్ను రూపొందించుకుని ముందుకు వస్తోందని వీక్షకులు అంచనాకు వచ్చారని సంస్థ ప్రతినిధులు గుర్తించారు.

అప్పుచేసి పప్పుకూడు

రికార్డు స్థాయిలో పెరిగిన క్రెడిట్‌కార్డుల వినియోగం

ఒక్క నెలలో రూ.1.78 లక్షల కోట్ల వ్యయం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అప్పుచేసి పప్పుకూడు తినడమంటే ఇదే...ప్రధాని మోడీ హయాంలో ప్రజల ఆర్థిక స్థితి ఏ స్థాయికి దిగజారిందో అక్టోబర్ నెలలో తేలిపోయింది. వరుస పండుగలు, పెరిగిన ఖర్చులతో సతమతమైన ప్రజలు చేతిలో నగదు లేకపోవడంతో భారీగా క్రెడిట్ కార్డుల్ని వినియోగించారు. ఆ ఒక్క నెలలోనే దేశవ్యాప్తంగా రూ.1.78 లక్షల కోట్ల మేరకు క్రెడిట్ కార్డు లావాదేవీలు జరిగాయి. ఈ తరహా క్రెడిట్ కార్డుల వినియోగం గతంలో ఎన్నడూ లేదని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో పొదుపు లక్ష్యాలు గణనీయంగా తగ్గిపోయాయని గతంలో రిజర్వుబ్యాంకు చెప్పిన విషయం తెలిసిందే. దీనికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు, ద్రవ్యోల్బణం, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు వంటివి ప్రధాన కారణమని ఆర్థికరంగ నిపుణులు చెప్తున్నారు. తాజాగా పొదుపు సంగతి దేవుడెరుగు...ఇప్పుడు ప్రజల వ్యక్తిగత అప్పులు భారీగా పెరుగుతున్నాయి. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ఆందోళనకు గురిచేస్తున్నది. దేశంలో ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రూ.1.42 లక్షల కోట్ల క్రెడిట్ కార్డు లావాదేవీలు జరగ్గా, అక్టోబర్‌లో ఈ లావాదేవీలు రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు చేరాయి. సెప్టెంబర్‌తో పోలిస్తే అక్టోబర్‌లో క్రెడిట్ కార్డుల వినియోగం 25.35 శాతం పెరిగినట్టు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. ప్రజల్ని ఆకర్షించేందుకు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారాలు 'పాయింట్ ఆఫ్ సేల్' (పీఓఎస్) పేరుతో రకరకాల డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటించాయి. దీనికి ఆకర్షితులైన ప్రజలు తమ చేతిలో నగదు లేకున్నా, క్రెడిట్ కార్డుల ద్వారా అప్పులు చేసి, ఆయా ఉత్పత్తులను కొనుగోలు చేసినట్టు ఈ-కామర్స్ లావాదేవీలు పరిశీలిస్తే తెలుస్తున్నది. రిజర్వుబ్యాంకు చెప్పిన లెక్కల ప్రకారం క్రెడిట్ కార్డు ద్వారా పీఓఎస్ లావాదేవీలు అక్టోబరు నెలలో రూ.57,774 కోట్లు జరగ్గా, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారాల ద్వారా రూ.1,20,794 కోట్ల చెల్లింపులు జరిగాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్‌కార్డుల వినియోగదారులు ఎక్కువగా వీటిని వినియోగించారు. ఈ బ్యాంకు క్రెడిట్ కార్డుల ద్వారా రూ.45,173 కోట్లు విలువైన ఆర్థిక లావాదేవీలు జరిగాయి. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.34,158 కోట్లు, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.21,729 కోట్ల లావాదేవీలు జరిగాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) క్రెడిట్ కార్డుల ద్వారా రూ.35,406 కోట్ల రికార్డు స్థాయి లావాదేవీలు జరిగాయి. అదే సమయంలో దేశంలోని బ్యాంకులు, రుణ సంస్థలు ఈ ఏడాది అక్టోబర్ నాటికి కొత్తగా 17 లక్షల కొత్త క్రెడిట్ కార్డుల్ని జారీ చేశాయి. దీనితో దేశవ్యాప్తంగా మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్య 9.48 కోట్లకు చేరినట్టు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. బ్యాంకుల వారీగా అక్టోబరు నాటికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులు 1.91 కోట్లకు, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు 1.87 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులు 1.6 కోట్లు, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులు 1.3 కోట్లకు చేరాయి. అయితే ఇటీవల రిజర్వుబ్యాంకు హామీలేని రుణాల నిబంధనల్ని కఠినతరం చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం క్రెడిట్ కార్డుల రుణ చెల్లింపులపై పడే అవకాశం ఉన్నదనీ, ప్రజల్లో చేసిన అప్పులు తిరిగి చెల్లించే ఆర్థిక స్థోమత నెమ్మదించే అవకాశం ఉన్నదని ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రధాన రాజకీయ పార్టీలకు

మహిళల సమస్యలు పట్టవా..?

ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి



నవతెలంగాణ-భువనగిరి

ప్రధాన రాజకీయ పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మహిళల సమస్యలు పట్టవా అని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి ప్రశ్నించారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన ఐద్వా జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో మూసీ నది జల కాలుష్యంతో మహిళలకు అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని, చర్మ, గర్భ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ దారిన పడుతున్నారన్నారు. రెండుసార్లు గెలిచిన బీఆర్ఎస్ ఇంతవరకు మూసీ ప్రక్షాళన గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం సీపీఐ(ఎం) అనేక సార్లు పాదయాత్రల తో సహా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని చెప్పి, నేటికే హామీని నెరవేర్చలేదని తెలిపారు. పైగా బ్యాంకు ద్వారా రుణాలు పొందాలంటే డ్వాక్రా మహిళలకు బ్యాంకు డిపాజిట్ లక్ష రూపాయలు ఉండాలని షరతులు పెడుతున్నారని విమర్శించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో నేటికీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలు లేవన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా స్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మారుస్తామని నేటికీ అమలు చేయలేదని తెలిపారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అనేక రకాల దాడులు, హత్యలు, లైంగికదాడులు పెరిగాయన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకు వస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా నిలబడిన కొండమడుగు నర్సింహ.. ఉపాధి పనుల్లో మహిళలకు కూలి రేట్లు పెంచాలని అనేక పోరాటాలు చేశారన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసేటువంటి వ్యక్తి కొండమడుగు నర్సింహను బలపరచాలని కోరారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు కొండమడుగు నాగమణి, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, నాయకులు మాటూరి కవిత, భాగ్య, కొత్త లలిత, వడ్డెబోయిన స్వప్న, సింగన బోయిన లావణ్య, జయమ్మ, లక్ష్మమ్మ, తాడూరి, కలమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంపై అమిత్‌షా ఆరా

- ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి: జి. ప్రేమేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న బీజేపీ ఎన్నికల ప్రచారంపై అమిత్‌షా ఆరా తీశారనీ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని నాయకత్వానికి సూచించారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల పరిస్థితులపై సమీక్షించారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి మంచి అవకాశాలున్నాయని ఆయన చెప్పారని పేర్కొన్నారు. అమిత్‌షా 25, 26, 27 రోజుల్లో అమిత్‌షా విస్తృతంగా ప్రచారం చేస్తారని తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్‌జవదేకర్, జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బంగారు శృతి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ కృషి

చేవెళ్లలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ



నవతెలంగాణ-చేవెళ్ల

ముస్లింల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి మహమూద్ అలీ, చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, చేవెళ్ల ఎన్నికల ఇన్‌చార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డిహాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. 'చేవెళ్ల అన్న కోసం వచ్చిన.. కాలా రహేతో.. క్యాహై.. దిల్ వాలే హయే..(నల్ల గుంటే ఏంది మనసున్న మనిషి యాదన్న)' అని అన్నారు. దేశంలో ఎవరూ చేయని పనులకు సీఎం కేసీఆర్ చేస్తున్నారన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ రూ.933 కోట్లు ఇస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ.12000 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. మైనార్టీలకు స్కూల్స్, కాలేజీలు, గురుకులాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విదేశీ చదువుల కోసం వందల కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. షాదీ ముబారక్ కోసం రూ. 2300 కోట్లు ఇచ్చినట్టు వివరించారు. రాష్ట్రంలో 50 లక్షల మంది మైనార్టీలు ఉన్నారని గుర్తు చేశారు. కుల మతాలకతీతంగా మానవత్వం, సమన్వయంతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. తనను మరోసారి గెలిపించాలని కోరారు. చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ మందుపాతర పేలుడు

- ఇద్దరు కార్మికులు మృతి.. ఒకరికి గాయాలు
- మావోయిస్టు ప్రభావిత నారాయణపూర్‌లో ఘటన

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలోని ఇనుప ఖనిజం గని వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతర (ఐఈడీ) పేలడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. ఈ విషయాన్ని పోలీసులు తెలిపారు. రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌కు 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛోటే డోంగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపై ఉన్న ఆమ్‌దై ఘాటి ఇనుప ఖనిజం గనిలో ముగ్గురు కార్మికులు పని కోసం ఉదయం 7.30 గంటలకు వెళ్లిన సమయంలో ఈ సంఘటన జరిగిందని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. జయస్వాల్ నెకో ఇండస్ట్రీస్ లిమిటెడ్ (జేఎన్ఐఎల్)కు ఆమ్‌దై ఘాటిలోని ఇనుప ఖనిజం గనిని కేటాయించారు. మావోయిస్టులు చాలా కాలంగా ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారు. కాగా, మృతులు నారాయణపూర్ జిల్లాకు చెందిన రితేష్ గగ్డా (21), శ్రవణ్ గగ్డా (24)గా గుర్తించారు. గాయపడిన ఉమేష్ రాణా అనే కార్మికుడిని స్థానిక ఆస్పత్రిలో చేర్చినట్టు పోలీసులు తెలిపారు. భద్రతా సిబ్బందితో ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగించినట్టు అధికారులు తెలిపారు.

ఆ నలుగురి చేతిలోనే రాష్ట్రం

- నిజాం రాజు మాదిరి కేసీఆర్ పాలన
- ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జయరాం రమేష్



నవతెలంగాణ-మునుగోడు

పదేండ్ల తెలంగాణ పాలన తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు.. ఆ నలుగురి చేతిలోకి నలిగి పోయిం దని, అప్పటి ఏడవ నిజాం వెళ్లి పోయినా.. ఇప్పుడు కేసీఆర్ ఎనిమిదో నిజాం లాగా తయారయ్యాడని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేంద్ర మాజీమంత్రి జయరాం రమేష్ విమర్శించారు. పదేండ్లుగా అధికారం చేతిలో ఉందని ఫామ్‌హౌస్‌లో పండుకొని నిజం రాజులాగా వ్యవహరిస్తున్నారన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో 405 కిలోమీటర్లు రాహుల్ గాంధీ జోడోయాత్ర నిర్వహించిన తర్వాత కొత్త కాంగ్రెస్ కొత్త రాహుల్ గాంధీ కనిపిస్తున్నారని, ప్రజలు కూడా కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. పార్టీ తీసుకొస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు.. మహాలక్ష్మి రైతు భరోసా, జీవన్ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, వికాసం, చేయూత పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లాయని, ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంవత్సరంలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. కేసీఆర్, నరేంద్ర మోడీ ఇద్దరూ ఒక్కటే అని, వారిని ఓడించేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏఐసీసీ అధికార ప్రతినిధి గౌతమ్, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన

- కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి..
- పోలీసులకు అప్పగింత



నవతెలంగాణ-ఆర్మూర్

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించగా దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పెర్కిట్ ఉర్దూ మీడియం పాఠశాలలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పెర్కిట్‌లోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఇబ్రహీం అనే ఉపాధ్యాయుడు కొన్ని రోజుల నుంచి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. గతంలో ఇలాంటి ఘటన వెలుగు చూసినా ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ.. అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయునిపై 15 రోజుల కింద హెడ్మాస్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం పాఠశాలకు వచ్చి కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సుల్తానా మాట్లాడుతూ రెండు రోజుల కిందనే తమ దృష్టికి వచ్చిందని, అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయమై మండల విద్యాధికారి రాజా గంగారం మాట్లాడుతూ.. బాధితుల వివరాలను తీసుకొని సంబంధిత ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎన్నికల తనిఖీల్లో.. రూ.79 లక్షల నగదు పట్టివేత



నవతెలంగాణ-తాండూరు/కందుకూరు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని బషీరాబాద్, కందుకూరు మండలాల్లో భారీగా డబ్బు పట్టుబడింది. బషీరాబాద్‌లో రూ. 44 లక్షలు, కందుకూరులో రూ. 35లక్షలను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లో గురువారం అర్ధరాత్రి పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా.. రైల్వే గేట్ సమీపంలో ఓ పత్రికా విలేకరి శెట్టి రవిశంకర్ వద్ద రూ. 44,84,500 పట్టుకున్నారు. ఆ డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో వాటిని సీజ్ చేశారు. కాగా, విలేకరి వద్ద డబ్బు దొరకడం తీవ్ర చర్చనీయాంశమైంది. విలేఖరి దగ్గర దొరికిన డబ్బులు కాంగ్రెస్‌కి చెందిన బియ్యని మనోహర్‌రెడ్డివి అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం అవుతోంది. డబ్బును సీజ్ చేసి, నిందితుడిని అరెస్టు చేసినట్టు బషీరాబాద్ ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు.కందుకూరు- మీర్‌ఖాన్‌పేట మధ్య ఫార్మా రోడ్డులో ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహించగా.. ఓ కారులో తరలిస్తున్న రూ. 35 లక్షలు డబ్బును పట్టుకున్నారు. కారులో డబ్బులు తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టగా.. కారు తప్పించు కుంది. దాంతో దాన్ని వెంబడించి పట్టుకొని నగదును సీజ్ చేశారు. డబ్బు తరలిస్తున్న రెడ్డి యాదగిరి రెడ్డి, సభావాత్ బిచ్చా నాయక్, యాట నరసింహను అదుపులోని తీసుకున్నారు. వారిని విచారించగా డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపలేదని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అయితే కారులో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి సంబంధించిన కరపత్రాలు ఉండటంతో ఆ డబ్బులు అతనికి సంబంధించినవిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రాజ్యాంగ సంస్థల ధ్వంసమే బీజేపీ లక్ష్యం

కేసీఆర్ పాలనలో పెరిగిన నిరుద్యోగం: సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



నవతెలంగాణ- ఖమ్మం

మోడీ పాలన నేరాలోచనతో సాగుతున్నదని, ప్రత్యర్థులను ఇబ్బందులు పెట్టడం, రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పరిపాలిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. శుక్రవారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తోందన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్నామని, ఆ క్రమంలోనే ఒక్క స్థానానికే పరిమితమై కాంగ్రెస్‌తో ఎన్నికల ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ఒక్క ఓటుతో తెలంగాణ ప్రజలు మూడు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం లోపాయకారి ఒప్పందాలతో పనిచేస్తున్నాయని, అందుకే ఎంఐఎం రాజాసింగ్‌పై పోటీ పెట్టలేదని తెలిపారు. ఒకప్పుడు సీఎం బీజేపీకి వ్యతిరేకంగా పనిచేశారని, ఆ క్రమంలోనే మునుగోడులో మద్దతు ఇచ్చామని, కానీ కూతురు లిక్కర్ కేసులో ఉన్న తరువాత కేసీఆర్ వైఖరి మారిపోయిందన్నారు. అటవీ సంరక్షణ చట్టాన్ని మార్చి ఆదివాసీలను బయటకు పంపే ప్రయత్నం జరుగుతున్నదని, తద్వారా అటవీ సంపద కార్పొరేట్ల పరమౌతుందన్నారు. చంద్రబాబు అరెస్టు, బెయిల్ వెనుక బీజేపీ హస్తం ఉందని ఆరోపించారు. తమతో కలిసి రానందుకు జైలుకు పంపారని, తెలంగాణలో టీడీపీ పోటీ చేయకపోవడంతో బెయిల్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం కూలిపోవడం, పేపర్‌లీక్‌లు, 50 శాతం కమీషన్లు కేసీఆర్‌ను పుట్టి ముంచనున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు అవినీతినైనా సహిస్తారు కాని అహంకారాన్ని సహించరని, ఎమ్మెల్యేలకు ప్రవేశం లేని అసెంబ్లీ ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కేబినెట్‌లో తెలంగాణ ద్రోహులే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ మద్దతు ఇవ్వడం లేదనే అపవాదు సరికాదన్నారు. సీపీఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడైనంత మాత్రాన ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారనుకోవడం సరికాదన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె.జానిమియా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో తోపులాటలు.. ఒకరికి గాయాలు

నవతెలంగాణ-అడ్డగూడూర్

యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ తుంగతుర్తి అభ్యర్థి మందుల సామేల్ ప్రచారం నిర్వహిస్తుండగా తోపులాట జరిగింది. కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ మండలంలోని చౌల్ల రామరం గ్రామంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోలే పోయిన లింగయ్య యాదవ్, సర్పంచి జోజితో పాటు అదే గ్రామానికి చెందిన పలువురి నాయకులను ప్రచార రథం పైకి ఆహ్వానించారు. అందులో ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఖమ్మంపాటి కుమార్ కూడా ఉన్నారు. కుమార్ ప్రచార రథం పైకి రావడంతో సర్పంచ్‌తో పాటు ఆయన కుమారుడు ప్రచార రథంపై నుండి నెట్టివేశారు. మరోసారి ఎక్కగా మళ్లీ నెట్టారు. దాంతో కుమార్ కిందపడి స్పృహ తప్పాడు. వెంటనే సూర్యాపేట ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఎడమ చేయి విరిగినట్టు సమాచారం. ఇదంతా మందుల సామేల్ ఎదుటనే జరగడం కొస మెరుపు.